Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 29 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, ఆదివారం 26-01-2025 పేజీలు : 12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9959479375

# అనర్హులకు పథకాలు అందితే..
# అధికారులపై చర్యలు



- అధికారులకు దిశనిర్దేశం చేసిన రేవంత్ రెడ్డి
- కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా
- ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా పథకాలు
- భట్టితో కలసి మంత్రులతో సీఎం సమీక్ష
- మండలంలోని ఒక్కో గ్రామంలో పథకాలు ప్రారంభం
- మార్చి చివరి తేది వరకు కొనసాగింపు

**హైదరాబాద్ :** రాష్ట్రంలో రేపటి నుంచి నాలుగు కొత్త పథకాలు అమల్లోకి చేయనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.. కొత్త రేషన్ కార్డుల పంపిణీ, రైతు భరోసా , ఇందిరమ్మ ఇండ్లు , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ఎంపిక చేసిన లబ్దిదారులకు అందజేసే ప్రక్రియను ప్రారంబిస్తునట్లు వెల్లడించారు. హైదరాబాద్లోని ఇంటిగ్రేడెట్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో ఈ నాలుగు పథకాలు అమలుపై నేడు నిర్వహించిన సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధి కారులు పాల్గొన్నారు..

ఈ సమీక్షలో ప్రభుత్వం ప్రారంభించబోతున్న ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతుభరోసా పథకాలపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క హైదరాబాద్ మినహా అన్ని జిల్లాల్లోని మండలాల పరిధిలో ఒక్కో గ్రామాన్ని నాలుగు పథకాల ప్రారంభోత్సవానికి ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. ఫిబ్రవరి తొలి వారం నుంచి మార్చి 31లోగా పథకాలు సమర్థవంతంగా అమలు అయ్యేలా చూడాలని అన్నారు. నిజమైన లబ్ధిదారులకు ఏమాత్రం అన్యాయం జరగొద్దని సూచించారు., అనర్హులైన వారికి లబ్ధి చేకూర్చితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఇక రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు సంబంధించిన లబ్ధిదారుల జాబితాను ఇప్పటికే ప్రభుత్వం సిద్ధం చేసింది. అయితే ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల కోసం భారీగా దరఖాస్తులు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఈ దరఖాస్తుల విషయంలో ఎలా ముందుకు వెళ్లాలనేదానిపై కూడా చర్చించారు.. ముందుగా ఒక గ్రామంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి అందజేయాలని అధికారులకు సూచించారు.. ఈ ప్రక్రియను మార్చి 31 వ తేది వరకు కొనసాగించాలని అధికార యంత్రాంగాన్ని రేవంత్ ఆదేశించారు..



# ఎపిలో ఒక రాజ్యసభ సీటు ఖాళీ.. విజయసాయి రాజీనామా ఆమోదం

**అమరావతి :** వైసిపి కీలక నేత విజయసాయిరెడ్డి రాజ్యసభ సభ్యత్వానికి చేసిన రాజీనామాను రాజ్యసభ చైర్మన్, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ ఆమోదించారు. తన రాజీనామా లేఖను స్పీకర్ ఫార్మట్ లో అందజేయడంతో ఆ రాజీనామాను ఉప రాష్ట్రపతి వెంటనే ఆమోదించారు. ఈ మేరకు రాజ్యసభ సెక్రటరీ జనరల్ బులెటిన్ విడుదల చేశారు. కాగా రాజీనామా చేసిన తరువాత విజయసాయి మీడియాతో మాట్లాడుతూ.. పూర్తిగా వ్యక్తిగత కారణాలతోనే తాను రాజీనామా చేశానని అన్నారు. ఇక భవిష్యత్తులో రాజకీయాల గురించి మాట్లాడనని, పూర్తిగా రాజకీయాలకు దూరంగా ఉంటానని తెలిపారు. తనను ఎన్ని ఇబ్బందులు పెట్టినా అప్రూవర్గా మారలేదని చెప్పిన విజయసాయి వెన్నుపోటు రాజకీయాలు తనకు తెలియవని పేర్కొన్నారు. అదే సమయంలో కేసుల నుంచి బయటపడడానికే తాను రాజీనామా చేశానంటూ వస్తున్న విమర్శలపై

మిగతా 2లో

# సామాన్యులను అసామాన్యులుగా చేయడమే లక్ష్యం : చంద్రబాబు

- అన్ని వేదికలపై ఆంధ్రా బ్రాండ్ ప్రమోట్ చేశాం..



**తాడేపల్లి :** సామాన్య మానవుల ఆదాయం పెంచడమే ప్రభుత్వ లక్ష్యం అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.. గ్రోత్ రేట్ పెరిగితేనె అభివృద్ధి సాధ్యం అన్నారు.. దావోస్ పర్యటన పూర్తి సంతృప్తి ఇచ్చిందన్నారు .. ఇప్పుడు ఏపీ బ్రాండ్ ప్రమోషన్ కొత్త గా చేయాలన్నారు. తాడేపల్లిలోని సిఎం క్యాంప్ కార్యాలయంలో నేడు ఆయన మీడియాతో మాట్లాడారు. తన దావోస్ పర్యట న వివరాలను షేర్ చేసుకున్నారు. 1997లోనే ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రి హోదాలో దావోస్లో పర్యటించానని చంద్రబాబు తెలిపారు. దేశం మొత్తంమీద దావోస్లో పర్యటించాలనే ఆలోచన తనకే వచ్చిందని, భారత్ నుంచి దావోస్లో పర్యటించిన తొలి సీఎం తానేనని పేర్కొన్నారు. అప్పటి నుంచి సీఎంగా ఉన్న ప్రతి టర్మ్ లోనూ దావోస్లో పర్యటించి రాష్ట్రానికి విదేశీ పరిశ్రమలను తీసుకొచ్చానని సీఎం చంద్రబాబు వివరిం చారు. ఒకప్పుడు ఐటీ గురించి అంతా మాట్లాడుకునే వారని, ఆ సమయంలో తాము హైటెక్ సిటీ నిర్మించామని గుర్తుచేశారు. తొలుత హైటెక్ సిటీని రికార్డు సమయంలో నిర్మించామని, అది పూర్తయ్యాక కంపెనీలను ఆహ్వానించామని వివరించారు. అక్కడ హైటెక్ సిటీతో పాటు సైబర్ సిటీ నిర్మాణం చేపట్టామని తెలిపారు. అప్పట్లో తాను, అప్పటిక కర్నాటక ముఖ్యమంత్రి ఎస్ఎం కృష్ణ విదేశీ పెట్టుబడుల కోసం ఎంతో కష్టపడ్డామని గుర్తుచేసుకున్నారు. దావోస్ పర్యటనలో ఏఐ.. డీప్ టెక్కు సంబంధించి బిల్ గేట్స్తో చర్చ జరిగింది అన్నారు చంద్రబాబు.. మిలింద గేట్

మిగతా 2లో



# రక్షణ, వాణిజ్య సంబంధాలకు కొత్త ఊపు

**న్యూఢిల్లీ :** భారత్, ఇండోనేషియా మొత్తంగా ద్వైపాక్షిక సంబంధాలకు కొత్త ఊపు ఇవ్వడానికి శనివారం అంగీకరించాయి. ముఖ్యంగా రక్షణ ఉత్పత్తి, సరఫరా రంగాల్లో సంయుక్తంగా కృషి చేయడానికి రెండు దేశాలు అంగీకరించాయి. ప్రధాని నరేంద్ర మోడీ ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబొవో సుబియాంతోకు ఆతిథ్యం ఇచ్చారు. ఉభయులూ విస్తృత స్థాయిలో చర్చలు జరిపారు. మూడు రోజుల పర్యటనపై భారత్కు వచ్చిన సుబియాంతో ఆదివారం ఢిల్లీ కర్తవ్య పథ్లో గణతంత్ర దినోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. సుబియాంతోతో చర్చల అనంతరం మీడియాతో మాట్లాడిన ప్రధాని మోడీ ఇండోనేషి యాను పది దేశాల ఆసియన్ కూటమిలోను, ఇండో పసిఫిక్ ప్రాంతంలో ను భారత్కు 'ముఖ్యమైన భాగస్వామిగా అభివర్ణించారు. ఈ ప్రాంతంలో నిబంధనల ఆధారిత వ్యవస్థకు రెండు దేశాలు నిబద్ధమై ఉన్నాయని ఆయన చెప్పారు. 'నౌకాయాన స్వేచ్ఛ అంతర్జాతీయ చట్టానికి అనుగుణంగా ఉండేలా చూడాలని మేము అంగీకరిస్తున్నాం' అని మోడీ తెలిపారు. ఇండో పసిఫిక్ ప్రాంతంలో చైనా తన సైనిక దళ బలాన్ని పెంచుకుంటుండడం పట్ల ప్రపంచ వ్యాప్తంగా అంతకంతకు ఆందోళన వ్యక్తం అవుతున్న నేపథ్యంలో ఆయన ఆ వ్యాఖ్య చేశారు.'మా ద్వైపాక్షిక సంబంధాల పరంగా వివిధ అంశాలపై మేము విస్తృతంగా చర్చలు జరిపాం' అని ప్రధాని తెలియజేశారు. రక్షణ ఉత్పత్తి,

మిగతా 2లో

# అర్హులకే పథకాలు అందజేస్తాం.. 20 రోజులు పని చేస్తే ఆత్మీయ భరోసా: ఉప ముఖ్యమంత్రి భట్టి

- ముందుగా ఇళ్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు
- ఇప్పటికీ రేషన్ కార్డులేని వారికి కొత్త కార్డులు
- దరఖాస్తులు చేసుకోవడం నిరంతర ప్రక్రియ
- నాలుగు పథకాల అమలుపై ఉప ముఖ్యమంత్రి భట్టి



**హైదరాబాద్ :** అర్హత కలిగిన ప్రతి వ్యక్తికి పథకాలు ఇస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఈ ప్రక్రియ మార్చి నాటికి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ తో నాలుగు పథకాలు అమలుపై జరిగిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ, వ్యవసాయ యోగ్యమైన ప్రతీ ఎకరానికి రైతు భరోసా ఇస్తామని అన్నారు. ఉపాధి హామీలో నమోదై,


మిగతా 2లో

- కార్మికులు, కర్షకులు,పేద వర్గాల హక్కుల సాధన కోసం కేంద్రంతో కొట్లాడే పార్టీ సీపీఎం
- రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తున్న మోదీ సర్కార్
- నిమ్జ్ పేరుతో పేదల భూములు గుంజుకుంటే ఊరుకోం
- కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి
- సీపీఎం పోలిట్ బ్యూరో సభ్యులు బృందా కారత్, బీవీ రాఘవులు
- దేశంలో సీపీఎం ఒక్కటే కార్మికవర్గ పార్టీ : సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య
- సంగారెడ్డిలో సీపీఎం నేతల భారీ ర్యాలీ
- ఎర్రజెండాలతో ఎరుపెక్కిన పట్టణం రాష్ట్ర 4వ మహాసభలకు తరలివచ్చిన సీపీఎం నాయకులు, కార్మికులు
- ఇంక్విలాబ్ జిందాబాద్.. సీపీఐఎం జిందాబాద్ అంటూ నినాదాలు
- ఎర్రజెండా పేదలకు అండా


- కార్మికులు, కర్షకులు,పేద వర్గాల హక్కుల సాధన కోసం కేంద్రంతో కొట్లాడే పార్టీ సీపీఎం
- రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తున్న మోదీ సర్కార్
- నిమ్జ్ పేరుతో పేదల భూములు గుంజుకుంటే ఊరుకోం
- కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి
- సీపీఎం పోలిట్ బ్యూరో సభ్యులు బృందా కారత్, బీవీ రాఘవులు
- దేశంలో సీపీఎం ఒక్కటే కార్మికవర్గ పార్టీ : సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య
- సంగారెడ్డిలో సీపీఎం నేతల భారీ ర్యాలీ
- ఎర్రజెండాలతో ఎరుపెక్కిన పట్టణం రాష్ట్ర 4వ మహాసభలకు తరలివచ్చిన సీపీఎం నాయకులు, కార్మికులు
- ఇంక్విలాబ్ జిందాబాద్.. సీపీఐఎం జిందాబాద్ అంటూ నినాదాలు


# ఎర్రజెండా పేదలకు అండా





**సత్యమేవ- జయతే** సంగారెడ్డి పట్టణంలో సీపీఐఎం రాష్ట్ర 4వ మహాసభలు అట్టహాసంగా జరిగాయి.. ముందుగా సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో సంగారెడ్డి ఐబీ నుండి సంగారెడ్డి చౌరస్తా వరకు నిర్వహించిన ర్యాలీలో పొలిట్ బ్యూరో సభ్యులు, రాష్ట్ర నాయకులు పాల్గొని ఇంక్విలాబ్ జిందాబాద్.. సీపీఐఎం జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం సంగారెడ్డి పీఎస్ఆర్ గార్డెన్లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీపీఎం ముఖ్య నేతలు ప్రసంగించారు. పేదలు, కార్మికులు, కర్షకుల హక్కుల సాధన కోసం కేంద్ర ప్రభుత్వానికి ఎదురొడ్డి నిలబడి కొట్లాడేది ఎర్రజెండానే అన్నారు. 10 వేలు, 12 వేల వేతనంతో కార్మికులు ఎలా జీవించగలుగుతారని, కనీస వేతనం

మిగతా 2లో

# సామాన్యులను అసామాన్యులుగా చేయడమే లక్ష్యం : చంద్రబాబు

ఫౌండేషన్‌తో హెల్త్‌కు సంబంధించి ఒక ప్రాజెక్ట్ చేద్దామని బిల్ గేట్స్ చెప్పారన్నారు .. దేశానికి మోడల్ గా ఈ ప్రాజెక్ట్ ఉంటుందన్నారు.. ఇవాళ వంద దేశాల్లో తెలుగు వాళ్ళు ఉన్నారని, .. ప్రపంచంలో ఎన్ని దేశాలు ఉంటే అన్ని దేశాల్లో భవిష్యత్ లో తెలుగు వారుంటారని పేర్కొన్నారు. సిఐఐ, ఐఎండి సింగపూర్ తో కలిసి, ఆంధ్రప్రదేశ్ లో గ్లోబల్ లీడర్ షిప్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు.. దీనికి సంబంధించి మేనేజ్ మెంట్ కంపెనీ ఉంటుందన్నారు.. అందరు పారిశ్రామిక వేత్తలు జీఎల్‌సీలో ఉంటారు.

సాధారణ వ్యక్తులను అసాధారణ వ్యక్తులుగా తయారు చేయడమే లక్ష్యమని తెలిపారు చంద్రబాబు.. కార్పోరేట్ గవర్నెన్స్ పబ్లిక్ గవర్నెన్స్ లో సవాళ్లు ఎదుర్కొనే విధంగా తయారు చేస్తాం అన్నారు సీఎం చంద్రబాబు.

1995లో ఇన్ ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ), ఇప్పుడు 2025లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ (ఏఐ) యుగమని చంద్రబాబు చెప్పారు. తొలినాళ్లలో దావోస్ వెళ్లినపుడు హైదరాబాద్ పేరు చెబితే ఎవరికీ తెలిసేది కాదని, అదెక్కడ ఉందని అడిగే పరిస్థితి ఉండేదని అన్నారు. అప్పట్లో హైదరాబాద్‌కు సరైన ఎయిర్ పోర్ట్ కూడా లేదన్నారు. అలాంటి సమయంలో హైటెక్ సిటీని 14 నెలల్లోనే నిర్మించి, విదేశీ కంపెనీలను ఆహ్వానించామని వివరించారు. అప్పట్లో ఐటీ, ఇప్పుడు ఏఐ యుగం కొనసాగుతోందన్నారు. దావోస్ పర్యటనలో భాగంగా బిల్ గేట్స్‌ను కలిశానని, ఆయన కూడా హైదరాబాద్ గురించి ప్రస్తావించారని చెప్పారు. అప్పట్లో తాను హైదరాబాద్‌ను ప్రమోట్ చేసిన విషయాన్ని, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌ను ప్రమోట్ చేస్తున్న విషయాన్ని బిల్ గేట్స్ గుర్తుచేశారన్నారు.

విధ్వంసానికి గురైన ఆంధ్రప్రదేశ్‌ను ప్రమోట్ చేసేందుకు అన్ని వేదికలనూ ఉపయోగించుకుంటానని చంద్రబాబు వివరించారు. భవిష్యత్‌లో ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ ఇండస్ట్రీలు, గ్రీన్ హైడ్రోజన్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌కు మాత్రమే ప్రాధాన్యం ఉంటుందని సీఎం చంద్రబాబు తెలిపారు.

ఈసారి దావోస్‌లో ఎక్కువగా గ్రీన్ ఇండస్ట్రీపైనే చర్చ జరిగిందని గుర్తుచేశారు. దాని తర్వాతి స్థానంలో ఏఐపైన చర్చ జరిగిందన్నారు. పకృతి వ్యవసాయం ముందుముందు ప్రాధాన్యం సంతరించుకుంటుందని, ఏపీలో ఇప్పుడు 10 లక్షల మంది పకృతి వ్యవసాయం చేస్తున్నారని చెప్పారు. 'దావోస్ అంటే క్రైటీరియా కాదు. అదొక నెట్ వర్కింగ్. ప్రభుత్వ అధినేతలే కాదు పారిశ్రామికవేత్తలూ చాలామంది వస్తారు. వారితో నెట్ వర్కింగ్ చేసుకోవాలి.

నాలెడ్జ్ పెంచుకోవడం కోసమే దావోస్ కు వెళ్లాలి. అక్కడి నెట్ వర్క్ ను, పరిస్థితులను గమనించి ప్రపంచ పోకడను అర్థం చేసుకోవడంతో పాటు భవిష్యత్తు ఏ రంగానిది, ఎటువైపు అభివృద్ధి జరుగుతుందనేది ఊహించి అటువైపు రాష్ట్రాన్ని నడిపించాలి' అని సీఎం చంద్రబాబు తెలిపారు.

దావోస్‌లో తాను, మంత్రి లోకేశ్, అధికారులు.. ఇలా అందరమూ అన్ని వేదికలపై ఏపీని ప్రమోట్ చేశామని పేర్కొన్నారు. జూరిచ్ లో దాదాపు 500 మంది తెలుగు వాళ్లు తనను కలిశారని, అందులో చాలామంది కంపెనీలు పెట్టి విజయవంతంగా నడిపిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం వంద దేశాల్లో తెలుగువాళ్లు ఉన్నారని, వచ్చే ఐదేళ్లలో ప్రపంచంలోని అన్ని దేశాల్లో తెలుగువాళ్లు ఉంటారని చంద్రబాబు పేర్కొన్నారు.

# అర్హులకే పథకాలు అందజేస్తాం.. 20 రోజులు పని చేస్తే ఆత్మీయ భరోసా : ఉప ముఖ్యమంత్రి భట్టి

కనీసం ఇరవై రోజులు పని చేసిన వారికి ఆత్మీయ భరోసా అందిస్తామని పేర్కొన్నారు%ౌ% రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు జనవరి 26న ఇస్తామని ఇంతకు ముందే ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.లబ్దిదారులు ఎంపిక కోసం గ్రామ సభలు నిర్వహించామని వెల్లడించారు. అర్హత కలిగిన లబ్ధిదారులకు అందరికి ఇవ్వాలని ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.. గ్రామసభల్లో ఇండ్లు, రేషన్ కార్డుల కోసం లక్షలాది దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు.జనవరి 26 పరమ పవిత్రమైన రోజు%ౌ% భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు. రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన వాగ్దానం ప్రకారం లాంఛనంగా పథకాలు ప్రారంభిస్తాం. మండలంలో ఒక గ్రామాన్ని యూనిట్ గా తీసుకుని ఈ 4 పథకాలు ఇస్తాం." అని భట్టి విక్రమార్క తెలిపారు

మరో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. "రాష్ట్రంలో రేపు నాలుగు సంక్షేమ పథకాలు మండలంలోని ఒక గ్రామంలో మధ్యాహ్నం 1 గంటలకు లాంఛనంగా ప్రారంభిస్తాం. రేషన్ కార్డులు, ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా ఇస్తాం. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ. గతంలో దరఖాస్తు ఇచ్చినా, సర్వేలో వివరాలు ఇచ్చినా%ౌ% ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోక పోయినా ఇప్పుడు ప్రజాపాలన కేంద్రాల్లో ఇవ్వండి. దారిద్ర్య దిగువన ఉన్న కుటుంబాలందరికి రేషన్ కార్డులు ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయించింది. గత పదేళ్ళుగా దొడ్డు బియ్యం ఇచ్చారు. మనిషికి ఆరు కిలోల సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా అందిస్తాం. ఇకపై బయట ఆహార పదార్థాలు కొనుక్కోవాల్సి ఉండదని నేను అనుకుంటున్నాం." అని మంత్రి తెలిపారు.

## ఎపిలో ఒక రాజ్యసభ సీటు ఖాళీ.. విజయసాయి రాజీనామా ఆమోదం

ఆయన ఘాటుగా స్పందించారు. ఎవరి చేతో కేసులు మాఫీ చేయించుకోవాల్సిన పరిస్థితుల్లో తాను లేనని చెప్పారు.

**అది వారి అంతర్గత విషయం .. చంద్రబాబు**

రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయిరెడ్డి రాజీనామా చేయడంపై ఏపీ ముఖ్యమంత్రి స్పందించారు. ఎవరికైనా నమ్మకం ఉంటేనే పార్టీలో ఉంటారని లేకపోతే వెళ్లిపోతారని చంద్రబాబు అన్నారు. పార్టీ పరిస్థితి కూడా చాలా ముఖ్యమని అన్నారు. ఇది వైసీపీ వ్యక్తిగత అంశమని చెప్పారు. వ్యక్తిగత కోపంతో వ్యవస్థలను నాశనం చేసిన పరిస్థితి ఏపీలో తప్ప దేశంలో మరెక్కడా లేదని అన్నారు. రాజకీయాల్లో ఉండేందుకు అర్హత లేని వ్యక్తులు వస్తే పరిస్థితి ఇలాగే ఉంటుందని వ్యాఖ్యానించారు.

## రక్షణ, వాణిజ్య సంబంధాలకు కొత్త ఊపు

సరఫరా రంగాలపై సంయుక్తంగా కృషి చేయడానికి భారత్, ఇండోనేషియా అంగీకరించినట్లు ఆయన తెలిపారు. సాగరప్రాంత భద్రత రంగంలో శనివారం భారత్, ఇండేనేషియా సంతకం చేసిన ఒప్పందం నేర నివారణ, సోదా, రక్షణ, సామర్థ నిర్మాణం అంశాల్లో సహకారాన్ని మరింత పటిష్ఠం చేస్తుందని మోడీ చెప్పారు. మొత్తంగా ఆర్థిక సంబంధాల పెంపుదలకు వాణిజ్య రంగం, మార్కెట్ సౌకర్యం విస్తరించవలసిన ఆవశ్యకత గురిచి రెండు పక్షాలు చర్చించినట్లు ఆయన తెలిపారు.

'ఫిన్‌టెక్, కృత్రిమ మేధ, ఇంటర్నెట్, డిజిటల్ సార్వత్రిక మౌలికవసతులు వంటి రంగాల్లో సహకారాన్ని పటిష్ఠం చేయాలని మేము నిర్ణయించాం' అని ప్రధాని తెలియజేశారు. సాగర ప్రాంత భద్రత, సైబర్ భద్రత, ఉగ్రవాద నిరోధం, తీవ్రవాదం నుంచి విముక్తి అంశాల్లో సహకారానికి ఉభయ పక్షాలు ప్రాముఖ్యం ఇచ్చాయని మోడీ చెప్పారు. బ్రిక్స్‌లో ఇండోనేషియా సభ్యత్వాన్ని కూడా ఈ చర్చల్లో భారత ప్రతినిధి బృందం స్వాగతించింది. ఇండోనేషియా అధ్యక్షుడు సుబియాంతో మీడియాతో మాట్లాడుతూ, తమ చర్చలు 'ఎటువంటి అరమరికలూ లేకుండా' సాగాయని వెల్లడించారు. ఉమ్మడి ప్రయోజనకర కీలక రంగాలు పెక్కింటిలో సహకారం విస్తరణకు ఉభయ పక్షాలు అంగీకరించినట్లు ఆయన తెలిపారు. 'భారత్‌తో ఆర్థిక భాగస్వామ్యం పెంపు అవసరమని మా అధికారులకు ఆదేశాలు ఇచ్చాను' అని సుబియాంతో తెలియజేశారు.

# ఎర్రజెండా పేదలకు అండా











అమలు చేయాలని డిమాండ్ చేశారు. జహీరాబాద్లో నిమ్జ్ కోసం ప్రభుత్వం బలవంతంగా 12,500 ఎకరాల భూమిని గుంజుకుంటే.. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు బాధితులకు అండగా నిలవలేదని, సీపీఎం మాత్రమే పేదలకు అండగా నిలబడి స్థానికంగా ఉద్యమాలు చేస్తూనే హై కోర్టులో న్యాయ పోరాటం చేసి ఆ జీవోలను రద్దు చేయించిందన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మోడీ సర్కాన్ ఖూని చేయాలని చేస్తుందని మండిపడ్డారు.సంగారెడ్డి పట్టణంలో సీపీఐఎం రాష్ట్ర 4వ మహాసభలు అట్టహాసంగా జరిగాయి.. ముందుగా సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో సంగారెడ్డి ఐబీ నుండి సంగారెడ్డి చౌరస్తా వరకు నిర్వహించిన ర్యాలీలో పొలిట్ బ్యూరో సభ్యులు, రాష్ట్ర నాయకులు పాల్గొని ఇంక్విలాబ్ జిందాబాద్.. సీపీఐఎం జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం సంగారెడ్డి పీఎస్ఆర్ గార్డెన్లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో సీపీఎం ముఖ్య నేతలు ప్రసంగించారు. పేదలు, కార్మికులు, కర్షకుల హక్కుల సాధన కోసం కేంద్ర ప్రభుత్వానికి ఎదురొడ్డి నిలబడి కొట్లాడేది ఎర్రజెండానే అన్నారు. 10 వేలు, 12 వేల వేతనంతో కార్మికులు ఎలా జీవించగలుగుతారని, కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. జహీరాబాద్లో నిమ్జ్ కోసం ప్రభుత్వం బలవంతంగా 12,500 ఎకరాల భూమిని గుంజుకుంటే.. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు బాధితులకు అండగా నిలవలేదని, సీపీఎం మాత్రమే పేదలకు అండగా నిలబడి స్థానికంగా ఉద్యమాలు చేస్తూనే హై కోర్టులో న్యాయ పోరాటం చేసి ఆ జీవోలను రద్దు చేయించిందన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మోడీ సర్కాన్ ఖూని చేయాలని చేస్తుందని మండిపడ్డారు.పేదలు, కార్మికుల హక్కుల సాధన కోసం కేంద్ర ప్రభుత్వానికి ఎదురొడ్డి నిలబడి కొట్లాడేది ఎర్రజెండానే అని సీపీఎం పొలిట్ బ్యూరో, సభ్యురాలు బృందా కారత్ అన్నారు. సీపీఐ (ఎం) రాష్ట్ర 4వ సీపీఐ(ఎం) మహా సభలను సంగారెడ్డి పట్టణంలో జరుగుతున్న సందర్భం గా మొదటగా సంగారెడ్డి ఐబీ నుండి సంగారెడ్డి చౌరస్తా వరకు సీపీఐ (ఎం) నాయకులూ కార్యకర్తలు భారి ర్యాలినీ నిర్వహి ంచారు. అనంతరం సంగారెడ్డి పిఎస్ఆర్ గార్డెన్లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర మహాసభలకు వచ్చిన సోదర సోదరీమణులకు స్వాగతం అంటూ ఆమె తెలుగులో ప్రసంగం మొదలు పెట్టారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఎర్రజెండా చేతబూని ఎంతో మంది పోరుబాట పట్టారనిన్నారు. నిజాము, బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని ఉధృతం చేసింది ఎర్రజెండానే అన్నారు. ఆ పోరాటానికి గొప్ప చరిత్ర ఉంది.. వారి త్యాగాలను.. వారిచ్చిన జెండాను ముందుకు తీసుకుపోవాల్సిన అవసరం మనపై ఉందన్నారు. ఈ మహాసభను కార్మికులు తమ సొంత డబ్బులతో నిర్వహించడం గొప్ప పరిణామమన్నారు. కార్మికులు, రైతులు కలిసి పోరాటం చేస్తేనే భవిష్యత్ మనుగడ సాధ్యమవుతుందని.. లేదంటే అణచివేతలకు గురిచేసేందకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయన్నారు. దేశంలో పెట్టుబడిదారీ వ్యవస్థ కొనసాగుతుందని.. దీంతో కార్మికులను దోపిడీ చేయడం తీవ్రమవుతున్నదన్నారు. పెట్టుబడిదారుల ఆస్తులు 400 రెట్లు పెరిగాయన్నారు. కార్మికులు మాత్రం పేదరికంతో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. పదివేలు, 12వేలతో కార్మికులు ఎలా జీవించగలుగుతారని, కనీస వేతనాలు ఎందుక పెంచడం లేదన్నారు. సంగారెడ్డి జిల్లాలోని పారిశ్రామిక వాడతోపాటు ఇతర ప్రాంతాల్లో 4 వేల పరిశ్రమల్లో వలస కార్మికులు పని చేస్తున్నారన్నారు. మోడీ ప్రభుత్వం అండతో పారిశ్రామిక వేత్తలు రోజుకు 13 గంటలు పనిచేయని కార్మికులపై ఒత్తిడి చేస్తున్నారన్నారు. కార్మికులంతా ఐక్యంగా ఉండి హక్కుల సాధనకు ఉద్యమానికైనా సిద్దంగా ఉండాలన్నారు. కార్పొరేట్ వ్యవస్థకు 3 లక్షల కోట్లు మాఫీ చేశారు కానీ.. అంగన్వాడి, ఆశావర్కర్, భోజనం కార్మికులకు జీతాలు పెంచడంలేదని ఎద్దేవా చేశారు. రోజురోజుకు నిత్యావసర ఆకాశాన్నంటుతుంటూ పేదలు ఎలా పూటగడుపుతారని.. పెంచిన ధరలను నియంత్రించడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అవుతున్నాయని మండిపడ్డారు. దేశంలో బీజేపీ సర్కార్ రాజ్యాంగం స్థానంలో మనువాదాన్ని తేవాలని చూస్తున్నారన్నారు. అంబేద్కర్ అవమానించిన అమిత్ షా రాజీనామా చేయాలి.. ఆయన గుండెలో అదానీ, అంబానీ ఉన్నారన్నారు. లౌకికవాదం పైన, రాజ్యాంగం పైన, సామ్యవాదం పైన, వారికి విశ్వాసం లేని వారు నేడు దేశాన్ని పరిపాలిస్తున్నారన్నారు. ప్రజలను విభజించి పాలిస్తున్నారు. దేశంలో హిందూ – ముస్లిం, ఆదివాసి గిరిజన, దళితులు అని విభజన చేసి.. విభజించి పాలించే కుట్ర జరుగుతుందన్నారు. బిజెపికి వ్యతిరేకంగా పోరాడేందుకు ఇండియా కూటమి ఏర్పాటు చేశామని, ఇండియా కూటమి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో పాలన ఆదర్శంగా ఉందన్నారు. కానీ కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో ఐటీలో 12 గంటలు పనిచేయాలని ఉద్యోగులపై ఒత్తిడి తీసుకొస్తున్న పరిస్థితులు నెలకొన్నాయన్నారు. బీజేపీ చెబుతున్న సనాతన ధర్మానికి వ్యతిరేకంగా పోరాడటం లేదని, పోరాటాన్ని ఆయుధంగా మలుచుకుని ముందుకు సాగాలన్నారు. ఇంక్విలాబ్ జిందాబాద్.. సిపిఐ ఎం జిందాబాద్.. అంటూ ప్రసంగాన్ని ముగించారు. మోడీతో కొట్లాడని సీఎంలకు విలువ లేదు : సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో మహిళలకు ఉచిత బస్సు మాత్రమే అమలైందని, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. ఆర్టీసీ బస్సులను ప్రైవేటు పరం చేసి ప్రజలకు బస్సులు లేకుండా చేస్తున్నారన్నారు. కేంద్రం ఏం చేసినా రాష్ట్ర ప్రభుత్వం పరోక్షంగా వత్తాలు పలుకుతుందని, అన్యాయాన్ని ఎదిరించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రావడం లేదన్నారు. ప్రజలకు వ్యతిరేకంగా కేంద్రం తీసుకొచ్చి విధానాలను సీపీఎం పార్టీ మాత్రమే ప్రశ్నిస్తుందన్నారు. మోడీతో కొట్లాడని సీఎంలకు విలువ లేదని ఎద్దేవ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలకు శ్రీకారం చుడితే సీపీఎం పార్టీ చూస్తూ ఊరుకోదన్నారు. రానున్న కాలంలో ప్రజా పోరాటాలకు సైతం సిద్ధంగా ఉన్నామన్నారు. రాజ్యాంగాన్ని మోడీ ఖుని చేస్తున్నారు: సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మోడీ సర్కాన్ ఖూని చేయాలని చేస్తుందని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు అన్నారు. దేశంలో ఎన్నో రాజకీయ పార్టీలు ఉన్నాయని, పెట్టుబడిదారులకు వత్తాసు పలుకుతూ తమ మాత్రం ఉపయోగపడడం లేదన్నారు. సీపీఎం పేదల కోసం, ఆస్తులను పెంచుకునే పనిలో పడ్డాయి తప్ప దేశ అభివృద్ధికి ఏ ఒకప్పుడు అంబాని ఆస్తి లక్ష కోట్లు కాగా.. ఇపుడు రూ.8 లక్షల సామాన్యులు, రైతులు, కార్మికుల కోసం పని చేస్తుందన్నారు. కోట్లకు చేరిందన్నారు. కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలను పోరాటాలు చేసిన పార్టీ సీపీఎం అన్నారు. రాజ్యాంగాన్ని తమకు తీసుకొస్తే ఊరుకోబోమన్నారు. దున్నేవాడికి భూమి కావాలని అనుకూలంగా




మార్చుకుందనేకు బీజేపీ కుట్ర చేస్తుందన్నారు. దేశంలో కార్మికులకు హక్కులు ఉండవు, ఉద్యమాలు చేసే హక్కు ఉండదు, మోడీని విమర్శిస్తే జైల్లో పెడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రాల హక్కులు, కేంద్రం పన్నుల్లో 50 శాతం వాటా కావాలని పోరాటం చేస్తున్నామన్నారు. విద్యా, వైద్యం హక్కుల కోసం పోరాడేది ఎర్రజెండానే అన్నారు. ఈ సమావేశంలో భారి సంఖ్యలో వివిధ జిల్లాల నుండి వచ్చిన సంఖ్యలో పాల్గొన్నారు.

## నర్సాపూర్ మున్సిపాలిటీలో 15 వ జాతీయ ఓటరు దినోత్సవం



**సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్** 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని నర్సాపూర్ పట్టణంలో ఆర్డిఓ భూపాల్ రెడ్డి గారు, తహసిల్దార్ శ్రీనివాసరావు గారు, పురపాలక సంఘం చైర్మన్ శ్రీ దుర్గప్ప గారి అశోక్ గౌడ్ గారు మరియు సబ్ ఇన్స్పెక్టర్ లింగం గార్ల ఆధ్వర్యంలో నర్సాపూర్ పట్టణం యందు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి నర్సాపూర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించడం అయినది. అనంతరము చౌరస్తా వద్ద మానవహారం ఏర్పాటు చేయడం అయినది. ఇట్టి సందర్భంగా చైర్మన్ గారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకులు కుల, మత, ప్రాంత, లింగ, జాతి, భాష అనే భేదం లేకుండా పౌరులు అందరికీ భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ద్వారా విధిగా ఓటు నమోదు చేయించుకోవాలని మరియు మీరు వేసే ఒక ఓటు ఐదు సంవత్సరాలు దేశ రాజకీయాలను, భవిష్యత్తును శాసిస్తోంది. కాబట్టి ప్రతి ఒక్కరు ఓటు వినియోగించుకోవాలని ఇట్టి సందర్భంగా తెలియజేయడమైనది.

ఇట్టి కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ శేషసాయి చారి గారు, ఎల్లంకి కళాశాల ప్రిన్సిపల్ అశోక్ గారు, ఆర్డీవో కార్యాలయం మున్సిపల్ కార్యాలయం తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎల్లంకి కళాశాల విద్యార్థులు.

## బడి పిల్లలతో పనులు చేపించడంపై ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఫైర్....




**సత్యమేవ జయతే -సంగారెడ్డి** ఎపిఎచ్ పి కాలనీ -2 మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల చేత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి కంకరా మోపించడంపై ఎమ్మెల్యే గారు ఫైర్ అయ్యారు... విద్యార్థులను పని మనుషుల్లా మార్చేస్తున్న ఘటనపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు...బడి పిల్లల... పని పిల్లల ...పుస్తకాలు పట్టుకునే వయసులో కంకర రాళ్ళు మోయడంపై మండిపాటు...రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేదు... ముఖ్యమంత్రికి విద్యావ్యవస్థపై పట్టింపు లేదు...

## ఘనాపురంకు సింగూరు నీరు విడుదల







**సత్యమేవ జయతే పుల్కల్**సింగూరు ప్రాజెక్టు దిగువ భాగంలో ఉన్న గణపురం ఆయకట్టుకు శనివారం నాడు సింగూరు ప్రాజెక్టు అధికారులు. 0.35 టీఎంసీల నీటిని దిగువకు వదిలారు ఇట్టి నీటిని ప్రాజెక్టు దిగువ భాగంలో ఉన్న విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ద్వారా నీటిని వదులుతున్నామని ప్రాజెక్టు అధికారులు తెలిపారు ఇట్టి నీరు ఘనాపురం ఆయకట్ట పరిసర ప్రాంతాల్లో ఉన్న రైతుల పొలాలకు నీరు అవసరం ఉన్నందున ఇట్టి నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు కావున మంజీరా పరిహాక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు అంతేకాకుండా పశుకాపరులు గొర్ర కాపరులు మత్స్య కార్మికులు మంజీరా నది వైపు వెళ్ళవద్దని అధికారులు తెలిపారు

# సమాచార హక్కు చట్టం పోస్టర్లను ఆవిష్కరించిన బిజెపి రాష్ట్ర నాయకులు చికోటి ప్రవీణ్

**సత్యమేవజయతే హైదరాబాద్** సమాచార హక్కు చట్టం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలిసమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు చంటి ముదిరాజ్ సమాచార హక్కు చట్టాన్ని ప్రజలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకులు చికోటి ప్రవీణ్ అన్నారు. సమాచార హక్కు చట్టం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆర్టీఐ ఆధ్వర్యంలో మార్చి నెలలో రవీంద్ర భారతి లో జరిగే సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు పోస్టర్ ను చికోటి ప్రవీణ్ ఆవిష్కరించారు. ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారమే సమాచార హక్కు, సామాన్యుడికి ఏ ఆఫీసుకు వెళ్లిన పని చేయించుకోవడం తనకు కావలసిన సమాచారాన్ని రాబట్టడం కష్టతరమైన నేపథ్యంలో భారత ప్రభుత్వం 12 అక్టోబర్ 2005 తేదీన ఈ సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చింది. దీనిని ఉపయోగించుకొని ప్రభుత్వ పనులపై సమాచారాన్ని పొందవచ్చు. ప్రభుత్వ పాలనా వ్యవస్థలో ప్రతి భారత పౌరుడు సామాజిక బాధ్యతగా అవినీతి అక్రమాలను నిరోధించడానికి పేద ప్రజలకు ఆర్టీఐ ఆవశ్యకత ఎంతో ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియా రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి యార కార్తీక్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి రాసునూరి లక్ష్మణ్, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి వింజమూరి గణేష్,మేడ్చల్ జిల్లా కన్వీనర్ రామక్రిష్ణ, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మల్లం శ్రీనివాస్,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయ నాయకులకు రిటర్మెంట్ ఉండదు





### ప్రజల్లో ఉండే ప్రజాప్రతినిధులను ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారు

### కరోనా సమయంలో పారిశుధ్య కార్మికుల సేవ గొప్పది

### కమిషనర్ కక్ష్యసాధింపు ధోరణి వీడి అందరిని కలుకుపోవాలి

### మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్

**సత్యమేవజయతే:మెదక్**ఉద్యోగులకు మాత్రమే రిటైర్మెంట్ ఉంటుందని, ప్రజలకు సేవ చేసే రాజకీయ నాయకులను ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారని మెదక్ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్ అన్నారు. శనివారం మెదక్ మున్సిపల్ చివరి పాలకవర్గ సర్వసభ్య సమావేశం మెదక్ మున్సిపల్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతు కౌన్సిలర్లు, అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో ఐదెండ్ల పాటు పట్టణాభివృద్ధి కి కృషి చేసినట్లు తెలిపారు. రెండేళ్లు కరోనా తోనే గడిచిపోయిందన్నారు.పారిశుధ్య నివారణలో కార్మికుల కృషి ఎనలేనిదని అయన కొనియాడారు. అందరి సహకారంతో మెదక్ మున్సిపాలిటీ కి పలు అవార్డులు వచ్చాయన్నారు.కౌన్సిల్ పదవి ముగిసిన కౌన్సిలర్లు నిత్యం ప్రజల్లో ఉండి వారి మన్నలను పొందాలన్నారు. మున్సిపల్ కమిషనర్ కక్ష్యసాధింపు ధోరణి వీడి అధికారులను సిబ్బంది ని కలుపుకొని పట్టణాభివృద్ధికి దోహదపడాలన్నారు.ఐదెండ్ల కౌన్సిల్ గడువు ముగిసినందున ఔట్ సోర్సింగ్ సిబ్బంది ని తొలగిస్తామని కమిషనర్ బెదిరింపులకు పాల్పడటం మంచిదికాదన్నారు. పొట్టకూటికోసం, కుటుంబ పోషణ కోసం కార్మికులు,సిబ్బంది పనిచేస్తున్నారని వారి శాపనార్థాలు మంచిది కాదన్నారు. కౌన్సిల్ సభ్యులు ప్రజా సమస్యలపై మున్సిపల్ ఆఫీసుకు వస్తుంటారని, వారి సమస్యలు విని పరిష్కారానికి కృషిచేయాలని అయన కోరారు. ప్రజల ఎజెండా నే పొలిటికల్ లీడర్స్ ఎజెండా అన్నారు. వారి సంక్షేమం కోసమే తాము రాజకీయాల్లోకి వచ్చామన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదలకు అందరికి చూసే బృహత్తర బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ కృషి తో మెదక్ పట్టణాన్ని మరింతగా అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు తనవంతు కృషిచేస్తానని హామీనిచ్చారు. ఈ సమావేశం లో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి కౌన్సిలర్లు, కృష్ణారెడ్డి, ఆంజనేయులు, కిషోర్, రాగి వనజ, సులోచన, బట్టి లలిత, సుంకయ్య, మమతా, లక్ష్మీనారాయణ గౌడ్, వసంత్ రాజ్, జయరాజు, శమిసున్నిస్సా బేగం, గంగాధర్, అవారి శేఖర్, లింగం, సమీ తదితరులు పాల్గొన్నారు.

## మా పొలాలకు దారెటు? బ్రిడ్జి నిర్మాణం చేయకుండా కేవలం వర్షపు నీరు పోవడానికి మత్రమే నిర్మాణం చేయటం ఎంటి .!







**సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాల** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం తాటికుంట గ్రామ శివారులో భారత్ మాల 6 వే హైవే రోడ్డు వలన రైతులు తమ పొలాల బాట ఎలా వెళ్ళాలో అర్థం కాక తీవ్ర సతమతం అవుతున్నారు. అంతే కాక గతంలో ఉన్న బాట ను తీసేసి బాట లేకుండా చేశారు. మా పొలాలు కి ఎలా వెళ్ళాలి అని రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి గతంలో ఉన్న బాట నీ కూడా అదేవిధంగా బాట ఉండేలాగా చేయాలని రైతులు తమ గొడును విన్నవించుకున్నారు.కాబట్టీ వెంటనే అక్కడ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి బాట ఉండేలాగా డ్రాప్ లు కట్టి అన్ని వాహనాలు మరియు ఏడ్ల బండ్లు తిరేగే విధంగా బాట ను చేయాలి అని కోరుతున్నారు.బాట వేయకుండా కేవలం వర్షపు నీరు పోయేలాగ మాత్రమే ఒకా కాలువ గా మాత్రమే నిర్మాణం జరుగుతుంది కాబట్టీ వెంటనే భారత్ మాల హైవే కాంట్రాక్టర్ లు బ్రిడ్జి నిర్మాణం చేసి బాట చేయాలీ అని రైతుల తమ ఆవేదన ను వ్యక్తం చేశారు

## జిల్లాలో రౌడీ షీటర్స్, హిస్టరీ షీటర్స్, సస్పెక్ట్స్ లపై నిరంతర పర్యవేక్షణ. ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు.




### పాత నేరస్తులు సత్ప్రవర్తనతో జీవితాలను సరిదిద్దుకోవాలి: ఎస్పీ అఖిల్ మహాజన్.

**సత్యమేవ జయతే - రాజన్న సిరిసిల్ల** సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్లో సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలోని వివిధ రకాల నేరాల్లో నిందితులుగా ఉండి రౌడీ షీట్లు,హిస్టరీ షీట్లు , సస్పెక్ట్స్ గా ఉన్న వారికి కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించి సత్ప్రవర్తనతో జీవితాలను సరిదిద్దుకోవాలే తప్ప తరచు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వివిధ పోలీస్ స్టేషన్లలో నేరాల్లో నిందితులుగా ఉండి షీట్లు తెరువబడిన నేరచరితులు విధిగా పోలీసు వారు తెలిపిన సమయాల్లో పోలీస్ స్టేషన్ హాజరు కావాలని లేని పక్షంలో వారిని బైండోవర్ చేయడం జరుగుతుందని అన్నారు. రౌడీ,హిస్టరీ షీట్స్ ఉన్నవారిపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నేరాలకు దూరంగా ఉండటంతో పాటు సత్ప్రవర్తనతో మెదులుతున్న వారిని గుర్తించి వారిపై ఉన్న షీట్స్ ను తొలగించడం జరుగుతుందని వివరించారు. రౌడీ, హిస్టరీ అనుమానాస్పద,అల్లర్లు లో ప్రమేయం ఉన్నవారిని ప్రతి నెల పోలీస్ స్టేషన్ కు పిలిపించి వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపడం జరుగుతుందని శాంతియుత వాతావరణానికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, రామ్మోహన్, శ్రీకాంత్,రమాకాంత్, గణేష్, శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు...

# విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేద్దాం





**సత్యమేవ జయతే – జోగులాంబ గద్వాల్** కొండాపురం ప్రభుత్వ పాఠశాలను సందర్శించినకేటి దొడ్డి మండల బిఆర్ఎస్ నాయకులు గాజుల కృష్ణ రెడ్డి
కే.రమేష్, కొమ్ము అశోక్ రెడ్డి, రొయ్యల పవన్, వీరేష్, జగదీష్, పర్ష,మండల పరిషత్ ఉన్నత పాఠశాల కొండాపురం విద్యార్థుల చదువు గురించి అడిగి తెలుసుకునరు
ముఖ్యంగా 1హాజరు శాతం
2 మైగ్రేషన్ గురించి3 మధ్యాహ్న భోజనం
4లార్నింగ్ గురించి ప్రైమరీ స్కూల్ కు వెళ్లే విద్యార్థిల యొక్క చదువు సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా గాజుల కృష్ణ రెడ్డి మాట్లాడుతూ
మన ప్రాంతంలో విద్యార్థులు కూడా చదువులో, ఉద్యోగాల్లో రాణిస్తున్నారు. ప్రైవేటు స్కూల్స్ లో కన్నా మన గ్రామం లో ప్రభుత్వ టీచర్స్ ఎక్కువగా పనిచేయగలుగుతున్నారు. వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఉపాధ్యాయులకు కావాల్సిందల్లా కాసింత మద్దతు. ఆ మద్దతును తొలిగా ఇవ్వాల్సింది కొండాపురం గ్రామ విద్యార్థుల తల్లిదండ్రులే అని తెలిపారు.మన గ్రామంలో కొడుకుతో సమానంగా కూతురుని చదివించలని తెలిపారు విద్య, ఆరోగ్య సంరక్షణ, పోషకాహారం ఆడపిల్ల బరువు కాదు బాధ్యత అని మీ కుటుంబానికి బంగారు భవిష్యత్తు అని గుర్తించండి అన్నారు లింగ అసమానత, విద్య, బాల్య వివాహాలు, లింగ ఆధారిత వివక్షను ఎదుర్కోవాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పిస్తూ, వారు సమాజంలో ప్రత్యేక సవాళ్లను ఎదుర్కోవాలో చెబుతూ, ఆరోగ్యం, విద్య ,వారి హక్కుల కోసం మద్దతు ఇచ్చే సమాజాన్ని పెంపొందించాలని, విద్యార్థుల రక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉందాం అని తెలియజేశారు.

# ఓటు హక్కు మీ హక్కు ఓటు మీ బాధ్యత.

**- మీ ఓటు అవినీతిపై వేటు అభివృద్ధికి చోటు.**

**- దేశ భవిష్యత్తు ఓటర్ల చేతుల్లో**

**టేక్మాల్ తహసీల్దార్ తులసిరామ్.**





**సత్యమేవ జయతే :టేక్మాల్** ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకొని సక్రమంగా వినియోగించుకోవాలని తహశీల్దార్ తులసిరామ్ అన్నారు. శనివారం 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి పురవీధుల మీదుగా బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి అధికారులు ఉపాధ్యాయులు పలు పార్టీల నాయకులు విద్యార్థులతో నిర్వహించిన ఓటర్ల అవగాహన ర్యాలీకి తహశీల్దార్ తులసి రామ్ ప్రారంభించారు. ర్యాలీలో అధికారులు పలు పార్టీల నాయకులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని ప్లే కార్డులు చేతబట్టి మన ఓటు మన హక్కు, ఓటు ఈజ్ యువర్ వాయిస్ వంటి నినాదాలతో ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ తులసి రామ్ మాట్లాడుతూ. 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరికి ఓటర్ నమోదు చేయించి, ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటు అనేది పౌరుడి హక్కు మాత్రమే కాదు, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తివంతమైన ఆయుధమని అన్నారు. మీ అభిప్రాయం ప్రభుత్వానికి చేరాలంటే, పాలసీ మేకింగ్‌లో మీ వంతు పాత్ర ఉండాలంటే, ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటు వేయాలని పేర్కొన్నారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులు, అందుకే వారిలో ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ప్రతి పౌరుడి బాధ్యతలో ప్రధానమైనది ఓటరుగా నమోదు కావడం, ఓటు హక్కును వినియోగించుకోవడమని తెలిపారు. ఓటు వేయడం ద్వారానే మీ వాయిస్ ను ప్రభుత్వానికి చేరవచ్చు అని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం 17 ఏళ్లు నిండినవారికి ఓటరుగా నమోదు అయ్యే అవకాశం కల్పించిందని అన్నారు. అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుకోవాలని, ఆన్‌లైన్‌లో కూడా తమ పేర్లు నమోదు చేసుకోవచ్చని, బూత్ లెవెల్ ఆఫీసర్లు ఇంటింటికీ వచ్చి ఈ ప్రక్రియను సులభతరం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రతి ప్రదేశంలో ఓటింగ్ అందుబాటులో ఓటు హక్కును అందరికీ చేరువ చేయడానికి ప్రభుత్వం దూర ప్రాంతాలు, దీవులు, లేదా అందుబాటులోకి రానివంటి ప్రాంతాల్లో కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోందని గుర్తు చేశారు. ఆన్లైన్ ద్వారా ఓటర్లను చేరుకోవడం కోసం ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం ఇంత కృషి చేస్తున్నా, పట్టణ ప్రాంతాల్లో చాలా మంది ఓటు వేయడానికి ముందుకు రావడం లేదు,పల్లెల్లో ఓటింగ్ శాతం మంచి స్థాయిలో ఉన్నప్పటికీ, పట్టణ ప్రాంతాల్లో కూడా ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకుని తమ హక్కును వినియోగించుకోవాలని అన్నారు. మీరు ఎక్కడ ఉన్నా ఎన్నికల సమయంలో కచ్చితంగా ఓటు వేయాలని సూచించారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రాథమిక బాధ్యతగా పేర్కొంటూ, అందరూ ఓటర్లుగా నమోదు చేసుకుని అవగాహన పెంపొందించి, తమ ఓటు హక్కును వినియోగించడం ద్వారా దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో భాగస్వామ్యం కావాలని అన్నారు.ఆ తర్వాత, ర్యాలీలో పాల్గొన్న అందరూ ఓటర్ ప్రమాణం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు డిప్యూటీ తాసిల్దార్ కిషోర్, ఆర్ఐ సాయి శ్రీకాంత్, ఏఎస్సై తుక్కయ్య, పలు పార్టీల నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప, బిజెపి పార్టీ మండల కార్యదర్శి కుమ్మరి సిద్దయ్య, నవ్య భారతి యువజన సంఘం అధ్యక్షులు నాయికోటీ భాస్కర్, కమ్మరి సిద్దయ్య, ఆకులపల్లి పాపయ్య, చింతా రవి, ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ అక్రమ కట్టడాలు కూల్చివేత?



**సత్యమేవ జయతే – వరంగల్** వరంగల్ జిల్ : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగకు చెందినవరంగల్ లోని కట్టడాలను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులు కూల్చేశారు. హంటర్ రోడ్డులో ఉన్న తమకు చెందిన 400 గజాలను మందకృష్ణతో పాటు మరో ఇద్దరు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారంటూ గతంలో మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు చేశారు. అక్రమ నిర్మాణాలను కూల్చివేయలేదని, తన భూమిని ఇంకా ఆక్రమించి ఉన్నారంటూ నంబూరి చారుమతి అనే మహిళ జాతీయ మానవహక్కుల కమిషన్ ను ఆశ్రయించారు. అధికారులు దీనిపై విచారిం చి ఇది అక్రమ కట్టడాలుగా తేల్చారు. జాతీయ మానవ హక్కుల కమిషన్ సైతం ఈ నెల 24వ తేదీ లోపు అక్రమంగా నిర్మించిన కట్టడాలను కూల్చివేయాలని ఆదేశిం చింది. దీనిపై మంద కృష్ణ మాదిగ జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆదేశా లను రద్దు చేయాలంటూ హైకోర్టును ఆశ్రయించినా ఫలితం దక్కలేదు. దీంతో మున్సిపల్ సిబ్బంది ఆ కట్టడాలను కూల్చివేశారు.

వరంగల్ హంటర్ రోడ్డులో తమకు చెందిన 400 గజాలను మందకృష్ణ మాదిగతోపాటు జ్యోతి, ఇద్దయ్యలు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని రెండున్నరేళ్ల క్రితం అధికారులకు నంబూరి చారుమతి ఫిర్యాదు చేశారు. విచారణ చేసిన ఉన్నతాధికారులు ఆక్రమణ నిజమేనని తేల్చి కట్టడా లను కూల్చి వేయాలని 2022 సెప్టెంబరులో ఆదేశాలిచ్చారు. రెండేళ్లు దాటినా కూల్చి వేయలేదని చారుమతి జాతీయ మానవ హక్కుల కమిషన్‌ని ఆశ్రయించగా జనవరి 24లోపు నిర్మాణా లను నేలమట్టం చేయాలని ఆదేశించింది. ఎన్‌హెచ్ ఆర్‌సీ ఉత్తర్వులను రద్దు చేయాలని మందకృష్ణ మాదిగ హైకోర్టును ఆశ్రయిం చినా ఊరట దక్కలేదు. దీంతో మున్సిపల్ సిబ్బంది కట్టడాలను కూల్చివేశారు.

# బాబా సాహెబ్ అంబేడ్కర్ గారి ఫోటోనే ఎందుకు పెట్టాలి...



**సత్యమేవ జయతే –** అనే ఈ ప్రశ్నకు సరైన సమాధానం చాలా మందికి తెలియదు. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం సిద్ధించింది.. అలాగే 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమల్లోకి వచ్చింది... కాబట్టి ప్రతి సవంత్సరం అదే తేదీన రిపబ్లిక్ డే జరుపుకుంటున్నామని భావిస్తారు. అయితే దీని వెనుక బలమైన కారణం ఉంది. వాస్తవానికి భారత రాజ్యాంగాన్ని 1949 నవంబరు 26నే ఆమోదించారు. దీనిని అమలు చేసే తేదీకి ఒక ప్రాముఖ్యత ఉండాలనే ఉద్దేశంతో రెండు నెలలు ఆగారు.

జనవరి 26, 1950 నుంచి బ్రిటీష్ కాలంనాటి భారత ప్రభుత్వ చట్టం 1935 రద్దయ్యి, భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించింది మన దేశ విధివిధానాల రూపకల్పన లో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశానికి రాజ్యాంగం ఉండాలని భావించిన నాటి దార్శినికులు, మేధావులు రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటుచేశారు. దీనికి అధ్యక్షుడిగా డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్‌ను ఎన్నికోగా,

రాజ్యాంగ రచనా ముసాయిదా కమిటీ ఛైర్మన్‌గా డాక్టర్ అంబేడ్కర్ ఛైర్మన్‌ను నియమించారు. రాజ్యాంగ రచన ప్రజాస్వామ్య విధానంలో ఉండేలా భిన్నత్వ ప్రజలలోని సమానత్వ భావనను పెపొందించేలా చివరి వరకు తానే బాధ్యత గా తీసుకుని ప్రపంచ దేశాలకే ఆదర్శమైన అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రూపొందించారు. అనేక సవరణల అనంతరం, 1949 నవంబర్ 26న దీనిని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది. భారత రాజ్యాంగాన్ని రూపొందించేందుకు రెండు సంవత్సరాల, 11 నెలల, 18 రోజుల కాలం పట్టింది.

బ్రిటీష్ పరిపాలన నుంచి విముక్తి పొందిన తరువాత భారత పౌరులందరిని ఒక ప్రజాస్వామ్య వ్యవస్థలో నడిపించడానికి, స్వాతంత్ర్య పోరాట ఆశయాలను నెరవేర్చడానికి, రాజ్యాంగ పరిషత్తును ఏర్పాటు చేసి, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని రూపొందించారు.

భారత రాజ్యాంగం జనవరి 26, 1950 నుంచి అమలులోకి వచ్చింది. ఈ రోజున భారత ప్రజలందరూ సంపూర్ణ స్వేచ్ఛ, సమానత్వం, లౌకికతత్వం, న్యాయాన్ని పూర్తి స్థాయిలో ఒక హక్కుగా పొందడం జరిగింది

కుల, మత, లింగ వర్ణ వివక్ష లేకుండా ప్రజలందరికీ ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో కల్పించారు. అలాగే ప్రతి పౌరుడు దేశసేవకు, దేశాభివృద్ధికి పాటుపడేలా బాధ్యతలను కలిగి ఉండాలని అందులో పొందుపరిచారు. వీటన్నింటకీ గుర్తుచేసుకుంటా రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజే గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటాం. ప్రతీ పౌరుడు హక్కులను ఉపయోగించుకుంటూ, బాధ్యతలను విస్మరించకుండా దేశసేవకు, దేశాభివృద్ధికి పాటుపడాలని అలాగే ప్రతి చోట బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఫోటో జెండా వందన కార్యక్రమంలో ఉంచాలని కోరుకుంటూ ....

ఈ దేశ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

## భౌతిక కాయానికి నివాళి అర్పించిన మాజీ ఎమ్మెల్యే



**సత్యమేవజయతేబినాగల్ గిద్ద**నాగల్గిద్ద మండల కేంద్రానికి చెందిన నారాయణఖేడ్ నియోజకవర్గ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగిశెట్టి గారి తల్లి మరణించిన విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి వారి భౌతికగాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు పండరి, మాజీ సర్పంచ్ జగ్గప్ప, నాయకులు పండరి, సునీల్ పటేల్, మోహన్, రమేష్ తదితరులు ఉన్నారు.

## కొండాపూర్ మండలం లో ఉపాధి హామీ సోషల్ ఆడిట్





**సత్యమేవ జయతే– కొండాపూర్**శనివారం కొండాపూర్ మండలం లో ఉపాధి హామీ సోషల్ ఆడిట్ ప్రజా దర్బార్ నిర్వహించడం జరిగింది,1/4/2023 నుండి 31/3/2024 వరకు 3.84 కోట్ల కి మండలం లోని అన్ని గ్రామాలలో ఆడిట్ తనిఖీ బృందలు తనిఖీ నిర్వహించడం జరిగింది,ఇట్టి సమావేశానికి అడిషనల్ డిఆర్డిఓ బాలరాజ్ సార్‌డివిఓ నాగేశ్వరరావు,ఎస్ క్యూ సి శ్రీలత, ఏపీఓ వీరప్ప, ఎంపీఓ శ్రీనివాస్, శ్రీనివాస్ సూపరిండెంట్ రత్నవాని, మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఈసీలు, అన్ని గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**సత్యమేవజయతే నారాయణఖేడ్**జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలం శంషోద్దిన్ పూర్ గ్రామానికి చెందిన దివంగత మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి వెంకట్ రెడ్డి సన్నిహితులు అప్పారావు పటేల్ మరణించిన విషయం తెలుసుకొని వారి కుమారులు మధు పటేల్ ని పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు అడ్వకేట్ లక్ష్మణ్ రావు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులతో పనిచేయించిన టీచర్ సస్పెండ్



**సత్యమేవజయతే నారాయణఖేడ్**సంగారెడ్డి పట్టణం పోతిరెడ్డిపల్లిలోని ఏపిఎచ్ బి కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల చేత ఉపాధ్యాయులు శనివారం పని చేయించారు. పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం కోసం ఇటుకలు మోయించారు. డీఈవో వెంకటేశ్వర్ దృష్టికి స్థానికులు తీసుకెళ్లారు. పాఠశాల ఉపాధ్యాయులు మంజుల, శారద నాగమణిలను డీఈవో సస్పెండ్ చేశారు. విద్యార్థుల చేత పనులు చేయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నీట్ యూజీ రిజిస్ట్రేషన్‌కు అపార్ ఐడీ తప్పనిసరికాదు..

**సత్యమేవ జయతే - హైదరాబాద్** హైదరాబాద్: నీట్ యూజీ రిజిస్ట్రేషన్‌కు అపార్ ఐడీ తప్పనిసరికాదని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ స్పష్టం చేసింది. విద్యార్థులు తమ వద్ద ఉన్న ఇతర వివరాలతో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది. ఈ మేరకు నోటిఫికేషన్ విడుదల చేసింది. గతంలో నీట్ యూజీ మార్గదర్శకాలను విడుదల చేసిన ఎన్‌టీఏ.. దరఖాస్తులో అపార్ ఐడీ , ఆధార్ కార్డ్ అవసరం అని పేర్కొంది. నీట్ పరీక్ష ప్రక్రియలో ధ్రువీకరణ, రిజిస్ట్రేషన్ పద్ధతులను సులభతరం చేయడానికి, విశ్వసనీయతను పెంచడానికి ఆధార్, అపార్ ఐడీని ఉపయోగిస్తున్నట్లు తెలిపింది. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు దరఖాస్తు ప్రక్రియను ప్రారంభించే ముందు వారిని తయారు చేసి, ఆధార్ కార్డును అప్‌డేట్ చేసుకోవాలని ఏజెన్సీ తెలిపింది. దీనిపై విద్యార్థుల్లో గందరగోళం నెలకొనడంతో పరీక్ష నిర్వహణ సంస్థ తాజాగా స్పష్టత నిచ్చింది. అపార్ ఐడీ అంటే..అపార్.. ఆటోమేటెడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ. ఇది విద్యార్థుల గుర్తింపు కోసం రూపొందించిన ప్రత్యేక వ్యవస్థ. 'వన్ నేషన్ వన్ స్టూడెంట్ ఐడీ' కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం దీనిని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇందులో భాగంగా ప్రతి విద్యార్థికి ఒక ప్రత్యేక గుర్తింపు సంఖ్యను కేటాయిస్తారు. ఇందులో విద్యార్థుల పూర్తి రికార్డులు నమోదు చేస్తారు. సాధారణంగా అపార్ ఐడీని స్కూల్ నుంచి క్రియేట్ చేస్తారు.







## తిరుపతి తొక్కిసలాటలో మృతురాలి కుటుంబానికి రూ.25 లక్షలు పరిహారం అందజేత



**సత్యమేవ జయతే - తిరుపతి తిరుమల :** తిరుపతిలో ఈనెల 8న జరిగిన తోపులాటలో మృతి చెందిన తమిళనాడు మెట్టు సేలంకు చెందిన మల్లిక కుటుంబానికి రూ.25 లక్షల పరిహారాన్ని టీటీడీ బోర్డు సభ్యులు అందజేశారు. పరిహారం చెక్ ను మృతురాలు మల్లిక ఏకైక కుమారుడు రమేష్ కు టీటీడీ బోర్డు సభ్యులు నరేష్ కుమార్, రామ్మూర్తి, శాంతారాం, కృష్ణమూర్తి అందజేశారు. సభ్యులు మాట్లాడుతూ పాలక మండలి తీర్మానం ప్రకారం పరిహారం చెల్లించగా, బాధితుల కుటుంబంలో ఒకరికి టీటీడీలో కాంట్రాక్ట్ ఉద్యోగం ఇచ్చేందుకు వివరాలు తీసుకున్నామని తెలిపారు. వైకుంట ద్వార దర్శనం సందర్భంగా తిరుపతిలోని టోకెన్ల జారీ కేంద్రం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో మొత్తం 6గురు చనిపోగా మరో 50 మంది గాయపడ్డారు.మృతుల కుటుంబాలకు నేరుగా ఇళ్లవద్దే పరిహారం అందజేసేందుకు బోర్డు సభ్యులతో మూడు బృందాలు ఏర్పాటు చేసింది. అందులో భాగంగా శుక్రవారం మృతురాలి కుటుంబ సభ్యులు ఉండే గ్రామానికి బోర్డు సభ్యులు వెళ్లి పరిహారం అందజేసి పరామర్శించారు.

## పద్మ అవార్డులను ప్రకటించిన కేంద్రం.. పారాలింపియన్ హర్వీందర్‌కు పద్మశ్రీ..

**సత్యమేవ జయతే : కేంద్ర ప్రభుత్వంకేంద్ర ప్రభుత్వం :** భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం శనివారం పద్మ పురస్కారాలను ప్రకటించింది. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి ప్రతిష్టాత్మక అవార్డులకు కేంద్రం ఎంపిక చేసింది. అవార్డులకు ఎంపికైన వారిలో ఒకరు విదేశీయులు ఉన్నారు. బ్రెజిల్‌కు చెందిన వేదాంత గురు జోనస్ మాశెట్టి, కువైట్‌కు చెందిన షేకా ఏజే అల్ సబాహ్, నేపాల్‌కు చెందిన నరేన్ గురుంగ్ సైతం పద్మశ్రీ అవార్డుకు ఎంపికయ్యారు. పద్మ అవార్డులను పద్మ విభూషణ్, పద్మ భూషణ్, పద్మశ్రీ అనే మూడు కేటగిరిల్లో కేంద్రం అందిస్తుంది. కళలు, సమాజ సేవ, ప్రజా సంబంధాలు, సైన్స్ అండ్ ఇంజినీరింగ్, వాణిజ్యం, వైద్యం, సాహిత్యం, విద్య, క్రీడలతో పాటు వివిధ రంగాల్లో అత్యుత్తమ సేవలు అందించిన వారిని అవార్డులకు ఎంపిక చేస్తారు. ప్రతి ఏటా రిపబ్లిక్ డే సందర్భంగా పద్మ అవార్డులను ప్రకటిస్తూ వస్తున్నారు.

పద్మ అవార్డులు వచ్చింది వీరికే..

జోనస్ మాశెట్టి.. బ్రెజిల్, వేదాంత గురువు
షేఖా ఏజే అల్ సబాహ్, కువైట్, యోగా
నరేన్ గురుంగ్, నేపాల్, జానపద గాయకుడు
హర్వీందర్‌సింగ్, హర్యానా, పారా ఒలింపియన్ గోల్డ్‌మెడల్ విన్నర్
భీమ్ సింగ్ భవేష్, బిహార్, సామాజిక కార్యకర్త
పీ దక్షిణా మూర్తి, పుదుచ్చేరి, డోలు విద్వాంసుడు
ఎల్ హంగ్‌థింగ్, నాగాలాండ్, వ్యవసాయం
బేరు సింగ్ చౌహాన్, మధ్యప్రదేశ్, జానపద గాయకుడు
హరిమన్ శర్మ, హిమాచల్ ప్రదేశ్, ఆపిల్ సాగుదారుడు




జుమ్డే యోమ్‌గామ్ గామ్లిన్, అరుణాచల్ ప్రదేశ్, సామాజిక కార్యకర్త
విలాస్ దాంగ్రే, మహారాష్ట్ర, హోమియోపతి వైద్యుడు
వెంకప్ప అంబానీ సుగటేకర్, కర్ణాటక, జానపద గాయకుడు
నిర్మలా దేవి, బిహార్, చేతి వృత్తులు
రాధా బహిన్ భట్, ఉత్తరాఖండ్, సామాజిక కార్యకర్త
జోయ్నచరణ్ బతారీ, అసోం, థింసా కళాకారుడు
సురేశ్ సోనీ, గుజరాత్, సోషల్‌వర్కర్
పాండి రామ్ మాండవి, ఛత్తీస్‌గఢ్, కళాకారుడు
లిబియా లోబో సర్దేశాయ్, గోవా, స్వాతంత్ర్య సమరయోధురాలు
గోకుల్ చంద్రదాస్, పశ్చిమ బెంగాల్, కళలు
సల్లీ హోల్కర్, మధ్యప్రదేశ్, టెక్స్‌టైల్స్
మారుతీ భుజరంగ్‌రావు, మహారాష్ట్ర సాంస్కృతికం-విద్య
బతూల్ బేగమ్, రాజస్థాన్, జానపద కళాకారురాలు
వేలు ఆసన్, తమిళనాడు, డప్పు వాద్యకారుడు
భీమవ్వ దొడ్డబాలప్ప శిల్లేక్యాతర, కర్ణాటక, తోలుబొమ్మలాట
పర్మార్ లావ్జీభాయ్ నాగ్జీభాయ్, గుజరాత్, చేనేత
విజయలక్ష్మి దేశ్‌మానే, కర్ణాటక, వైద్యం
చైత్రం దేవ్‌చంద్ పవార్, మహారాష్ట్ర, పర్యావరణ పరిరక్షణ

# గుడ్‌న్యూస్.. తెలంగాణలో రేపే నాలుగు పథకాలు ప్రారంభం

**సత్యమేవ జయతే - హైదరాబాద్** హైదరాబాద్ : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన వెంటనే పేదలకు సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు సన్నాహకాలు చేస్తోంది. ఇప్పటికే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు, గృహ లక్ష్మీ (ఉచిత విద్యుత్), రూ.500 గ్యాస్ సిలిండర్‌తో పాటు ఆరోగ్యశ్రీ సాయాన్ని రూ.10 లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. త్వరలోనే మరో నాలుగు పథకాలను తీసుకువచ్చేందుకు రంగం సిద్ధం చేసింది తెలంగాణ సర్కార్. అందులో ప్రధానమైనవి కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకం. ఈ పథకాల అమలుకు ముహూర్తం కూడా ఫిక్స్ అయ్యింది. ఇక ముఖ్యమైన నాలుగు పథకాల అమలు జరిగే తేదీ రానే వచ్చేసింది. రేపే (జనవరి 26) తెలంగాణ సర్కార్ ఆ పథకాలను ప్రారంభించేందుకు సర్వం సిద్ధం చేసింది. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాలను ప్రారంభించనున్నారు. ఇందుకోసం ఇప్పటికే గ్రామసభలు, సర్వేలు నిర్వహించిన సర్కార్.. అర్హులైన ప్రతీఒక్కరికీ పథకాలు అమలు జరిగేలా చర్యలు తీసుకుంది. అలాగే ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని ఇప్పటికే మంత్రులు స్పష్టం చేశారు.

విజయసాయి రాజకీయ సన్యాసంపై చంద్రబాబు ఏమన్నారంటే

కొత్త రేషన్ కార్డులు

తెలంగాణ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డులకు మోక్షం లభించింది. జనవరి 26న కొత్త రేషన్ కార్డులను అర్హులకు జారీ చేయనుంది సర్కార్. పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో కొత్త రేషన్ కార్డులను జారీ చేయనున్నారు. ఇందు కోసం ఈనెల 21 నుంచి 24 వరకు గ్రామ సభల్లో కొత్త రేషన్ కార్డులు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది సర్కార్. దీంతో అనేక మంది కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీటితో పాటు పాత రేషన్ కార్డు మార్పులు, చేర్పులు కూడా



చేయనున్నారు. దరఖాస్తులను పరిశీలించిన అనంతరం అర్హులైన అందరికీ ఆహార భద్రతా కార్డులను అందించనుంది సర్కార్.

రైతు భరోసా

ఈనెల 26 నుంచి తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు రైతు భరోసా అందించాలని సర్కార్ నిర్ణయించింది. సాగుకు అనుకూలమైన భూములకు మాత్రమే పెట్టబడి సాయం కింద ఏడాదికి ఒక్కో ఎకరానికి రూ.12 వేలు అందించనుంది. ఇందుకోసం ఈనెల 20 వరకు సర్వే నిర్వహించిన అధికారులు.. సాగుకు అనుకూలం కాని భూముల లిస్టును గ్రామ పంచాయతీల్లో ఉంచారు. ఈనెల 26న అంటే రేపు రైతు భరోసాకు అర్హులైన వారి ఖాతాల్లోకి డబ్బులు జమకానున్నాయి.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా

రాష్ట్రంలో భూమి లేని రైతు కూలీలకు ఏడాదికి రెండు విడతల్లో రూ.12 వేలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్క గుంట కూడా భూమి లేని నిరుపేదలు ఈ పథకానికి అర్హులుగా ఉండనున్నారు. ఈ పథకం కూడా జనవరి 26 నుంచి మొదలు కానుంది.

ఇందిరమ్మ ఇళ్ల పథకం..

గణతంత్ర దినోత్సవం (జనవరి 26) రోజు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించనుంది తెలంగాణ సర్కార్. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం మొత్తం 80.54 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల కోసం క్షేత్రస్థాయిలో సర్వేలు నిర్వహించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల కోసం 10.72 లక్షల దరఖాస్తులు రాగా.. ఇప్పటి వరకు 7.80 లక్షల దరఖాస్తుల ప్రక్రియ పూర్తయినట్లు తెలుస్తోంది. మిగిలిన దరఖాస్తుల పరిశీలనకు మరో వారం రోజు సమయం పట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల కోసం పలు విడతల్లో రూ.5 లక్షలు ఇవ్వనుంది తెలంగాణ సర్కార్.

## కొండాపూర్ మండల అధ్యక్షునిగా బేగరి రమేష్




**సత్యమేవ జయతే - కొండాపూర్‌కొండాపూర్** : కొండాపూర్ మండల అధ్యక్షునిగా బేగరి రమేష్ నీ నియమించిన రెడ్డి మల్ల శ్రీనివాస్ గారికి అలాగే అంబేద్కర్ సేన సభ్యులందరికీ ధన్యవాదాలు. అంబేద్కర్ సేన పట్ల గాని బాబా సాహెబ్ అంబేద్కర్ గారి పట్ల గాని విధేయుడైన ఉంటానని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి రచించిన భారత రాజ్యాంగం పట్ల విధేయుడనై ఉంటానని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను విద్యాబుద్ధులు నేర్పినటువంటి గురువులకు నాకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు విధేయుడని ఉంటానని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను ఇంతటి గొప్ప బాధ్యతని నా భుజాలపై ఉంచినటువంటి ప్రతి ఒక్కరికి పేరుపేరునా జై భీమ్ లు తెలియజేసుకుంటున్నాను ఏ రోజు బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి తలవంపులు తెచ్చే విధంగా నడుచుకోనని అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర బడుగు బలహీన వర్గాల భవిష్యత్తు కోసమై అహర్నిశలు శ్రమిస్తానని బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటానని ఎలాంటి ఆపదలోనైనా వెన్నంటి ఉంటానని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను ఇంతటి గొప్ప బాధ్యతని అపరిచిన వారందరికీ కృతజ్ఞతలు.

జై భీమ్ జై భారత్

## ఉత్తమ సేవలు అందించిన పోలీసులకు కేంద్రం అవార్డులు




**సత్యమేవ జయతే - తెలంగాణ శాఖ** ఉత్తమ సేవలు అందించిన పోలీసు అధికారులకు కేంద్రం పతకాలు ప్రకటించింది. రిపబ్లిక్ డే సందర్భంగా పతకాలు కేంద్ర ప్రభుత్వం అవార్డులు అందించనున్నది. హైదరాబాద్ లా అండ్ ఆర్డర్ అదనపు సీవీ విక్రమ్‌సింగ్, ఎస్పీ మాణిక్యరాజ్‌కు ప్రెసిడెంట్ మెడల్స్‌ను కేంద్రం ప్రకటించింది. మరో 12 మందికి విశిష్ట సేవా పతకాలు ప్రకటించింది. ఐజీ కార్తికేయ, ఎస్పీలు ముత్యంరెడ్డి, రామ్‌కుమార్, ఫజ్లుర్, డీఎస్పీలు వెంకటరమణ, వేణుగోపాల్, ఏఎస్‌ఐలు రణ్‌వీర్‌సింగ్, ఠాకూర్, జోసెఫ్, మొయినుల్లాఖాన్, సీఐ నిరంజన్‌రెడ్డి, కానిస్టేబుల్ పాత్యానాయక్, ఆయూబ్‌కు విశిష్ట సేవా పతకాలకు ఎంపిక చేసింది. ముగ్గురు అగ్నిమాపక అధికారులు, నలుగురు హోంగార్డులకు సైతం పతకాలకు ఎంపికయ్యారు.

## తెలంగాణ హైకోర్టులో నలుగురు న్యాయమూర్తుల ప్రమాణస్వీకారం




**సత్యమేవ జయతే - హైదరాబాద్**హైదరాబాద్ : తెలంగాణ హైకోర్టుకు కొత్తగా నియమితులైన నలుగురు అదనపు న్యాయమూర్తులు శనివారం ప్రమాణస్వీకారం చేశారు. జస్టిస్ రేణుకా యారా, జస్టిస్ నందికొండ నర్సింగ్ రావు, జస్టిస్ ఇ తిరుమలదేవి, జస్టిస్ బీఆర్ మధుసూదన్‌రావుతో హైకోర్టు చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్ ప్రమాణం చేయించారు.ఇంతకుముందు రేణుక యారా సిటీ సివిల్ కోర్టు చీఫ్ జడ్జిగా, నందికొండ నర్సింగ్ రావు సిటీ స్మాల్ కాజెస్ కోర్టు చీఫ్ జడ్జిగా, తిరుమలాదేవి హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్, విజిలెన్స్ రిజిస్ట్రార్‌గా, బీఆర్ మధుసూదన్ రావు హైకోర్టు రిజిస్ట్రార్(పరిపాలన)గా బాధ్యతలు నిర్వర్తించారు.

ఇక 42 మంది న్యాయమూర్తులు ఉండాల్సిన తెలంగాణ హైకోర్టులో ప్రస్తుతం 26 మంది సేవలందిస్తున్నారు. ఈ నలుగురి నియామకంతో ఆ సంఖ్య 30కి చేరింది.

## సంక్షేమ పథకాలను ప్రారంభించనున్న శాసనసభ్యులు



సత్యమేవజయతేబినారాయణఖేడ్‌రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టనున్న నాలుగు సంక్షేమ పథకాలను సాయంత్రం నాలుగు గంటలకు ఇందిరమ్మ ఇళ్లు మరియు కొత్త రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా లబ్ధిదారులకు ఎంపిక పత్రాలను అందజేయడానికి ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి నారాయణఖేడ్ మండలం జూకల్,మనూర్ మండలం దుదగొండ,నాగల్గిద్ద మండలం ఇరాక్ పల్లి గ్రామ పంచాయతీలకు రానున్నారని .ఈ సందర్భంగా ఆయా మండల ప్రజా ప్రతినిధులు నాయకులు మరియు లబ్ధిదారులు అత్యధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడం జరిగింది.

## 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆటల పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసిన స్వేరోస్ నాయకులు బొల్లె జగన్



సత్యమేవ జయతే - పెద్దపల్లి

పెద్దపల్లి : తెలకపల్లి మండలం పెద్దపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని చిన్నారులకు ఆట పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలకపల్లి మండల స్వేరోస్ ప్రధాన కార్యదర్శి బొల్లె జగన్ 2000 రూపాయలని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతిగా అందజేశారు.. ఈ సందర్భంగా బొల్లె జగన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రాసిన బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు,75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను పెద్దపల్లి ప్రభుత్వ పాఠశాలలో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు...ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు మరియు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

%ళ9:48ాివీ, 1/25/2025రి ం91 63097 61306: వఅం

## ఈరోజు వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్ లో సుభాష్ జంక్షన్ మరియు ఆదర్శ అంబేద్కర్ మాల సంఘ కమ్యూనిటీ హాల్ భవనాన్ని ప్రారంభించిన.. గౌరవ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు,మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి



**సత్యమేవ జయతే - రాజన్న సిరిసిల్ల** రాజన్న సిరిసిల్ల : ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ స్వాతంత్రం కోసం పోరాడిన సుభాష్ చంద్రబోస్ గారి విగ్రహాన్ని మరియు దేశంలోనే రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్ హక్కులను కల్పించిన గౌరవ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి సంఘ భవనాన్ని ఈరోజు ప్రారంభించుకోవడం జరిగిందని మా పాలకవర్గం ఏర్పడిన తర్వాత మా వార్డ్ అయినా 9వ వార్డులో సబ్ ప్లాన్ మరియు మున్సిపల్ నిధులు 22 లక్షల రూపాయలు ఎంపీ నిధులు 3లక్షలు ఎమ్మెల్యే గారి 4లక్షలు నిధులు నుండి కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణాన్ని నిర్మించుకోవడం జరిగిందని 9వ వార్డు ప్రజలు మమ్మల్ని గెలిపించినప్పుడు కులమతాలకు అతీతంగా వార్డ్ ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం ధ్యేయంగా పనిచేసి ఈ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందని ఈ వార్డులోనే ఉండి ఇక్కడికి మున్సిపల్ చైర్ పర్సన్ గా రావడం నాకు చాలా సంతోషంగా ఉందని అలాగే తిప్పాపూర్ లోని అంబేద్కర్ జంక్షన్.

## ఆరోగ్య శ్రీ సేవలు ఏయే హాస్పిటల్స్‌లో ఉన్నాయో ఎలా తెలుసుకోవాలి? ఫోన్‌లోనే చూసుకోవచ్చు..

సత్యమేవ జయతే - తెలంగాణ ముందుగా మీ ఫోన్ లేదా కంప్యూటర్‌లో బ్రౌజర్‌ను ఓపెన్ చేసి రాజీవ్ ఆరోగ్యశ్రీ పోర్టల్‌ను ఓపెన్ చేయాలి.

లి ఆ తర్వాత పైన బార్‌లో కనిపించే హాస్పిటల్స్ అనే ఆప్షన్‌ను ఎంచుకోవాలి.

లి ఇందులో కనిపించే ఆరోగ్యశ్రీ ఆసుపత్రిని క్లిక్ చేయాలి. వెంటనే మూడు ఆప్షన్స్ కనిపిస్తాయి. వీటిలో సెర్చ్ బై లొకాలిటీ అనే ఆప్షన్‌తో మీకు దగ్గరల్లోని రాజీవ్ ఆరోగ్యశ్రీ ఆసుపత్రుల వివరాలు తెలుసుకోవచ్చు.

లి జిల్లా, మండల్, ఆసుపత్రిని ఎంచుకోగానే. సదు ఆసుపత్రికి సంబంధించి పూర్తి వివరాలు, లొకేషన్‌తో పాటు పాటు మిత్ర నెంబర్ కూడా లభిస్తుంది. దీంతో సులభంగా ఆరోగ్య శ్రీ ఆసుపత్రుల వివరాలను తెలుసుకోవచ్చు.

## ఖేడ్ నియోజికవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ



**సత్యమేవజయతేబినారాయణఖేడ్** నారాయణాఖేడ్ నియోజికవర్గం మరియు చప్టా కే గ్రామానికి చెందిన నారాయణఖేడ్ నియోజికవర్గం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శేరికర్ నందీష్ తండ్రి(నందు ) కొద్దీ రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ వెళ్లి సోషల్ మీడియా కోఆర్డినేటర్ శేరికర్ నందీష్ (నందు )ని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు వారితో పాటు పీసీసీ సభ్యులు శంకరయ్యస్వామి, నారాయణాఖేడ్ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు, మాజీ ఎంపీటీసీ మారుతీ నాయక్,మాజీ ఉప సర్పంచ్ గంగయ్యస్వామి, పిఏసియస్ డైరెక్టర్ బస్వారాజ్,నారాయణ పటేల్, నారాయణ రెడ్డి, బక్షిరాం,ఎన్ఎస్ యూఐ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సురేష్ సేట్,జైపాల్ రెడ్డి నారాయణ నాయక్,మొగులప్ప గ్రామస్తులు కలరు

## పుట్టపర్తి సత్య సాయి శతాబ్ది ఉత్సవాలు



**సత్యమేవ జయతే నారాయణఖేడ్**సంగారెడ్డి జిల్లాలోని సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో పుట్టపర్తి సత్యసాయి శతాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారు అని సత్య సాయి సేవ సమితి జిల్లా అధ్యక్షుడు శంకరప్ప తెలిపారు శతాబ్ది ఉత్సవాలు భాగంగా ప్రాంతంలోని 127 మందికి కంటి వైద్య శిబిరం నిర్వహించగా అందులో 60 మందికి శస్త్ర చికిత్స చేయించడం జరిగింది. శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా స్థాయిలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సత్య సాయి సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు

## 76వ రిపబ్లిక్ డే సందర్భంగా వ్యాసరచన పోటీలు






**సత్యమేవజయతేబినారాయణఖేడ్**నారాయణఖేడ్ పట్టణంలో ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలకు రిపబ్లిక్ డే సందర్భంగా వ్యాసరచన పోటీలను నిర్వహించారు వ్యాసరచన పోటీలలో మొదటి బహుమతి ఈ తక్షిల పాఠశాలకు, రెండవ బహుమతి జడ్పీహెచ్ఎస్ నారాయణఖేడ్,మూడవ బహుమతి కృష్ణవేణి స్కూల్ విజేతలుగా నిలిచారు వీరికి రిపబ్లిక్ డే సందర్భంగా బహుమతులు అందిస్తామని ఎం ఈ ఓ విశ్వనాథ్ తెలిపారు.అన్ని పాఠశాలల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## తుమ్నూర్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ



సత్యమేవజయతేబినారాయణఖేడ్మనూర్ మండల పరిధిలోని తుమ్నూర్ ఎంపీపీఎస్ పాఠశాలను ఎంఈఓ రాజశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల ప్రతిభను పెంపొందించే విధంగా పాఠ్యాంశాలు బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులు సక్రమంగా పాఠశాలకు వచ్చేలా చూడాలని ఉపాధ్యా యులకు సూచించారు. పాఠశాల హెచ్ఎం నదర్ రాజు, టీచర్ మచ్చేందర్ పాల్గొన్నారు.

## మూడేళ్లలో యమున ప్రక్షాళన



రెండు వారాలలోపే ఢిల్లీ శాసనసభ ఎన్నికలు జరగనుండడంతో మూడు సంవత్సరాలలో గా యమునా నదిని శుభ్రపరుస్తామని, 1700 అనధికార కాలనీల్లో యాజమాన్య హక్కులు పూర్తిగా కల్పిస్తామని, గిగ్ వర్కర్లు, కూలీల కోసం సంక్షేమ పథకాలు తీసుకువస్తామని బిజెపి సీనియర్ నేత, కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా శనివారం వాగ్దానం చేశారు. ఆప్ అధినేత అర్వింద్ కేజ్రీవాల్‌పై అమిత్ షా తీవ్రంగా విరుచుకుపడుతూ, ఆయన 'అబద్ధాలు ఆడుతున్నార'ని, తన వాగ్దానాలను నెరవేర్చడం లేదని ఆరోపించారు. దేశ రాజధానిలో అతిపెద్ద ఎన్నికల అంశం 'అబద్ధాల కోరులు, నమ్మకద్రోహుల నుంచి విముక్తి కల్పించడం' అని అమిత్ షా స్పష్టం చేశారు. నేషనల్ కామన్ మొబిలిటీ కార్డ్ పథకం కింద ఢిల్లీ మెట్రోలో అవసరమైన విద్యార్థులకు ఏటా రూ. 4000 వరకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు కూడా బిజెపి మేనిఫెస్టో వాగ్దానం చేసింది.

ఫిబ్రవరి 5 నాటి ఢిల్లీ ఎన్నికలకు సంబంధించి బిజెపి 'సంకల్ప్ పత్ర' మూడవ భాగాన్ని విడుదల చేసిన కేంద్ర మంత్రి బిజెపి అధికారంలోకి వచ్చిన పక్షంలో 1700 అనధికార కాలనీల్లో నివసిస్తున్నవారికి ఆస్తులపై పూర్తి యాజమాన్య హక్కులు కల్పించనున్నట్లు హామీ ఇచ్చారు. దీని వల్ల అమ్మకం, కొనుగోలు, నిర్మాణానికి వీలు కలుగుతుందని ఆయన సూచించారు. ఢిల్లీలో నిరుపేదలకు ప్రస్తుతం సాగుతున్న సంక్షేమ పథకాలను బిజెపి నిలిపివేయదని కూడా అమిత్ షా పునరుద్ఘాటించారు. గిగ్ వర్కర్లు, కూలీల కోసం వివిధ కొత్త పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయగలమని ఆయన వాగ్దానం చేశారు. బిజెపి గిగ్ వర్కర్ల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తుందని, రూ. 10 లక్షల బీమా, రూ. 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యాలు తీసుకువస్తుందని అమిత్ షా తెలిపారు. కేంద్రం ఢిల్లీలో రోడ్ల నిర్మాణంపై రూ. 41 వేల కోట్లు, రైలు మార్గాల నిర్మాణానికి రూ. 15 వేల కోట్లు, విమానాశ్రయాల కోసం రూ. 21 వేల కోట్లు వెచ్చించిందని అమిత్ షా తెలియజేశారు. నగర మౌలిక వసతులపై కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేసి ఉండకపోతే ఢిల్లీ జీవనయోగ్యంగా ఉండేది కాదని మంత్రి అన్నారు.

## బడే చొక్కారావు చనిపోలేదు..మావోయిస్టు పార్టీ కీలక ప్రకటన



పూజార్ కంకేర్ ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టు పార్టీ స్పందించింది. ఛత్తీస్‌గఢ్ దక్షిణ బస్తర్ కాంకేర్, మారేడుబాక అడ వుల్లో మావోయిస్టులకు, పోలీసులకు మధ్య ఇటీవల ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సెక్రటరీ దామోదర్ అలియాస్ బడే చొక్కారావు మృతిచెందినట్లు జరుగుతున్న ప్రచారాన్ని మావోయిస్టు పార్టీ తీవ్రంగా ఖండించింది. ఈ ఎన్‌కౌంటర్‌లో బడే చొక్కారావు అలియాస్ దామోదర్ చనిపోలేదని ప్రకటించింది. ఈ మేరకు మావోయిస్టు పార్టీ లేఖ విడుదల చేసింది. సౌత్ జోన్ కమిటీ కార్యదర్శి సోమ్ తేర్ సమత పేరుతో లేఖ విడుదల చేశారు. పోలీసులు కావాలనే ఫేక్ లెటర్ క్రియేట్ చేశారని మావోయిస్టు పార్టీ ఆరోపించింది.

ఈ ఎన్‌కౌంటర్‌లో ఎనిమిది మంది మర ణించారని వెల్లడించింది. వారిలో నలుగురు మావోయిస్టులు కాగా మరో నలుగురు గ్రామస్తులు ఉన్నారని తెలిపింది. ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర, రాష్ట్ర బలగాలు అరాచకం సృష్టిస్తున్నాయని మావోయిస్టు పార్టీ పేర్కొంది. జనవరి 16,17వ తేదీల్లో 8వేల మంది భద్రతా బలగాలతో 4 గ్రామాలపై పోలీసులు దాడులకు పాల్పడ్డారని చెప్పింది. జనాల్లో అయోమయం సృష్టించేందుకు పోలీసులు ప్రయత్నం చేశారని విమర్శించింది. పోలీసులు బూటకపు ప్రకటనలు చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దామోదర్, ఇతర సహచరులు క్షేమంగా ఉన్నారని స్పష్టం చేసింది. అయితే ఇటీవల దామోదర్ తన సహచరులకు ఫోన్ చేసి క్షేమంగా ఉన్నట్లు వార్తలు వచ్చిన విషయం విదితమే.

# హెపటైటిస్‌ను అరికడదాం

# కాలేయాన్ని కాపాడుకుందాం!

ఆల్కహాల్ అతిగా తాగేవాళ్లకే కాదు.. దాని జోలికి వెళ్లని వాళ్ల కాలేయం కూడా దెబ్బతింటున్నది.. కారణం.. హెపటైటిస్ ఇన్‌ఫెక్షన్లు. హెపటైటిస్ వ్యాధి, అది వచ్చే విధానం పట్ల అవగాహన లేకపోవడమే ఇందుకు కారణం. 2030 కల్లా హెపటైటిస్‌ని నిర్మూలించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపునిచ్చింది. దాదాపు పెద్ద దేశాలన్నీ ఇందుకోసం ప్రయత్నిస్తున్నాయి. మనదేశం కూడా నేషనల్ హెపటైటిస్ కంట్రోల్ ప్రోగ్రామ్‌ని 2018లో మొదలుపెట్టింది. ఈ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేయడానికి ప్రయత్నించాలంటున్నారు ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ సోమశేఖర్ రావు. ఆయన సేవ్ ద లివర్ ఫౌండేషన్ ద్వారా హెపటైటిస్‌తో యుద్ధం చేస్తున్నారు.

## ఆయనేమంటున్నారంటే..

సేవ్ ది లివర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మన తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో హెపటైటిస్ స్క్రీనింగ్ ప్రోగ్రామ్‌లను నిర్వహించాం. ఇందులో జోగులాంబ గద్వాల్ జిల్లాలోని ఐజ మండలంలో హెపటైటిస్ ఇన్‌ఫెక్షన్లు ఎక్కువగా ఉన్నట్టు తేలింది. ఆర్ఎంపి డాక్టర్లు నీడిల్‌ని స్టెరిలైజ్ చేయకుండా అందరికీ ఒకే సూది వాడడమే ఇందుకు ప్రధాన కారణం. సురక్షితం కాని లైంగిక సంబంధాలు కూడా కారణమవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఈ జబ్బుల పట్ల అందరం అప్రమత్తం కావాల్సిన అవసరం ఉంది. లివర్ సిర్రోసిస్, లివర్ క్యాన్సర్లు రావడానికి మద్యం తరువాత రెండో ముఖ్య కారణం హెపటైటిస్ బి, సి ఇన్‌ఫెక్షన్లు. పరీక్షలు చేస్తే తప్ప ఇవి బయటపడవు. దురదృష్టవశాత్తు డాక్టర్లు, హెల్త్‌కేర్ కమ్యూనిటీలో కూడా చాలామందికి హెపటైటిస్ గురించిన అవగాహన లేదు. హెపటైటిస్‌కి పరీక్షలు చేయించడం లేదు. గ్యాస్ట్రోఎంటరాలజిస్టుకు రిఫర్ కూడా చేయట్లేదు. ముందుగా వీళ్లకు అవగాహన పెరిగితే పబ్లిక్‌లో అవగాహన తీసుకురాగలుగుతారు. ఇప్పుడున్న మందులతో హెపటైటిస్ సిని పూర్తిగా నయం చేయవచ్చు. వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా హెపటైటిస్ బిని నివారించవచ్చు.


ఇండియాలో 2 నుంచి 3 శాతం మందిలో హెపటైటిస్ బి, 1 శాతం మందిలో హెపటైటిస్ సి కనిపిస్తున్నాయి. మన తెలంగాణా రాష్ట్రంలో జోగులాంబ గద్వాల జిల్లాలోని ఐజ మండలంలో, ఖమ్మం, వైరా మధ్య ఉన్న గ్రామాల్లో హెపటైటిస్ వ్యాధి ఎక్కువగా ఉన్నట్టు సర్వేల్లో తేలింది. ఇక్కడ 2.5 నుంచి 3 శాతం వరకు హెపటైటిస్ సి, 10 నుంచి 14 శాతం మందిలో హెపటైటిస్ సి ఉన్నాయి.

### నిశ్శబ్ద జబ్బు

హెపటైటిస్ బి, సి ఇన్‌ఫెక్షన్లు నిశ్శబ్దంగా లివర్‌ని కబళిస్తాయి. హెపటైటిస్ ఇన్‌ఫెక్షన్ వచ్చిన 10 నుంచి 15 ఏళ్ల తర్వాత కొందరిలో వాంతిలో రక్తం పడడం, మలం నలుపు రంగులో రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అయితే అప్పటికే లివర్ సిర్రోసిస్ అయ్యే ప్రమాదం ఉంటుంది. అందుకే ముందుగా గుర్తించడానికి హెపటైటిస్ బికి హెచ్‌బిఎస్ యాంటిజెన్ టెస్టు, హెపటైటిస్ సికి యాంటి హెచ్‌సీవీ టెస్టు అందరూ చేయించుకోవాలి. వైరస్ యాక్టివ్‌గా ఉండి, లివర్‌ని డ్యామేజ్ చేస్తుందా లేదా తెలుసుకోవడానికి లివర్ ఫంక్షన్ టెస్టు, హెపటైటిస్ బి వైరస్ (హెచ్‌బివి) డిఎన్ఎ టెస్టు ఉపయోగపడతాయి. వైరస్ యాక్టివ్‌గా లేకుంటే ప్రతి 6 నెలల నుంచి ఏడాదికి లివర్ ఫంక్షన్ టెస్టు చేయించుకోవాలి. రెగ్యులర్ ఫాలోఅప్‌లో ఉండాలి. వైరస్ యాక్టివ్‌గా ఉంటే సిర్రోసిస్‌కి దారితీయకుండా, క్యాన్సర్ కాకుండా మందులు ఉన్నాయి. హెపటైటిస్ సికి 3 నెలల పాటు, హెపటైటిస్ బికి 5 నుంచి 10 ఏళ్లవరకు మందులు వాడాల్సి ఉంటుంది. హెపటైటిస్ బికి నెలకు వెయ్యి రూపాయలకు మించి కాదు. హెపటైటిస్ సికి 3 నెలలు చికిత్స చాలు. రోజుకు ఒక టాబ్లెట్ వేసుకుంటే చాలు ఇది 99 శాతం నయం అవుతుంది. .

### ఎలా వస్తుంది?

హెపటైటిస్ బి, సి వైరస్‌లు ముఖ్యంగా రక్తం ద్వారా వ్యాపిస్తాయి. కలుషిత సిరంజిలు, నీడిల్స్ వాడడం, ఒకరికి వాడిన నీడిల్స్ మరొకరికి వాడితే, లైంగిక సంబంధాల వల్ల, తల్లి నుంచి బిడ్డకు, సర్జరీ చేయడానికి వాడే పరికరాలు సరిగ్గా స్టెరిలైజ్ చేయకపోవడం వంటి వాటి కారణంగానూ వస్తుంది.




### నివారించేద్దాం..

-సర్జరీ చేయడానికి ముందు, ఇతర వైద్య ప్రక్రియలు చేయడానికి ముందు, డయాలిసిస్‌కు ముందు హెపటైటిస్ బి, సి పరీక్షలు చేయించాలి. కొన్ని హాస్పిటల్స్‌లో హెపటైటిస్ ఉన్నవాళ్లకు సెపరేట్ డయాలసిస్ మెషీన్లను వాడుతారు. ఇది అన్ని చోట్ల పాటించాలి.

-గుర్తింపు లేని బ్లడ్ బ్యాంకుల నుంచి రక్తాన్ని తీసుకోవడం గానీ, ఇవ్వడం గానీ చేయొద్దు.

-హెపటైటిస్ బికి వ్యాక్సిన్ ఉంది. 3 డోస్‌లు తీసుకుంటే చాలు. యూనివర్సల్ ఇమ్యూనైజేషన్ ప్రోగ్రామ్‌లో భాగంగా 2011 నుంచి అప్పుడే పుట్టిన పిల్లలకు హెపటైటిస్ బి వ్యాక్సిన్ ఇస్తున్నారు. అంతకుముందు పుట్టిన వాళ్లు అంటే 15 ఏళ్లు దాటిన వాళ్లందరూ 60 ఏళ్ల వయసువాళ్ల వరకు హెపటైటిస్ బి వ్యాక్సిన్ వేయించుకోవాలి.

హెపటైటిస్ బి, సి టెస్టులు చేయించుకోవాలి.

-ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీల్లో అవగాహన పెంచాలి. వాళ్లు పబ్లిక్‌ని ఎడ్యుకేట్ చేస్తారు. -లివర్ ట్రాన్స్‌ప్లాంట్ చేయించుకుంటే లక్షల్లో ఖర్చవుతుంది. హెపటైటిస్ బి,సిలకు ట్రీట్మెంట్ తీసుకుంటే వేలల్లో మాత్రమే ఖర్చవుతుంది. కాబట్టి ఇన్‌ఫెక్షన్ స్థాయిలోనే వీటిని నివారించాలి.

-దారిద్ర్యరేఖ దిగువన ఉన్నవాళ్ల కోసం ప్రభుత్వం పూనుకోవాలి. ఆరోగ్యశ్రీలో హెపటైటిస్ చికిత్సను కూడా చేర్చితే ఎక్కువమంది లబ్ధి పొందగలుగుతారు. జిల్లా స్థాయిలో హెపటైటిస్ పరీక్షలు, ట్రీట్‌మెంట్ అందుబాటులో ఉండాలి. హెచ్‌ఐవి లాగా భారీ ఎత్తున అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది.

హెపటైటిస్ సి వచ్చిన వాళ్లలో 20 శాతం మందికి లివర్ సిర్రోసిస్ వస్తుంది. వీళ్లలో 2 నుంచి 3 శాతం మందిలో లివర్ క్యాన్సర్ రావొచ్చు. హెపటైటిస్ బి వచ్చినవాళ్లలో 70 నుంచి 80 శాతం మందిలో లివర్ సిర్రోసిస్ రావొచ్చు. వీళ్లలో 2 నుంచి 3 శాతం మందిలో లివర్ క్యాన్సర్ రావొచ్చు.

### సేవ్ ది లివర్ ఫౌండేషన్

2017 జనవరి నెలలో హెపటైటిస్ బి, సి ఇన్‌ఫెక్షన్ల నివారణే లక్ష్యంగా ఈ ఫౌండేషన్‌ను ప్రారంభించాం. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకల్లోని 100 ప్రాంతాల్లో స్క్రీనింగ్ ప్రోగ్రామ్స్ చేశాం. 30 వేల మందికి స్క్రీనింగ్ నిర్వహించాం. స్థానికంగా ఉన్న స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకుని అవగాహన కలిగించాం. ఐజాలో 300 మంది పాజిటివ్ ఉంటే 20 మందే ట్రీట్‌మెంట్ ఖర్చు భరించగలిగేలా ఉన్నారు.



## నోటి శుభ్రత మాట దేవుడెరుగు బీపీ ఉన్న వారికి మరీ ఇబ్బందులు వ్యాయామం చేసినా ఎటువంటి ప్రయోజనం ఉండదు

**మీకు మౌత్‌వాష్ వాడే అలవాటుందా... అయితే ఇది తప్పక చదవండి!**

ఉదయాన్నే బ్రష్ చేసిన తర్వాత కొందరికి మౌత్‌వాష్ పుక్కిళ్లించడం అలవాటు. నోటి నుంచి దుర్వాసన రాకుండా, ఫ్రెష్‌గా ఉండేందుకు మౌత్ వాష్ వాడుతుంటారు. ఈ అలవాటు మీకూ ఉందా? అయితే తప్పకుండా ఈ కథనం చదవండి. ఎందుకంటే దీనివల్ల ప్రమాదం ఉందంటున్నారు ప్లేమౌత్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు. ముఖ్యంగా మీరు రోజూ చేసే వ్యాయామం వల్ల పొందే ప్రయోజనం పొందలేకపోగా, మరిన్ని సమస్యలు కొనితెచ్చుకున్నట్టు అవుతుందని చెబుతున్నారు.

**ఇలా**

వివరాల్లోకి వెళితే...

సాధారణంగా వ్యాయామం చేసిన వెంటనే రక్తపోటు కొంచెం పెరిగి ఆ తర్వాత తగ్గుతూ వస్తుంది. వ్యాయామం చేసేటప్పుడు నైట్రిక్ యాసిడ్ ఉత్పత్తి పెరిగి రక్త నాళాలు వ్యాకోచం చెంది శరీరంలోని అవయవాలకు, కండరాలకు తగినంత ఆక్సిజన్ అందడం వల్ల రక్తపోటు తగ్గుతుందని వైద్యులు చెబుతారు. వాసోడైలేషన్ అని పిలిచే ఈ ప్రక్రియ వ్యాయామం చేసేటప్పుడు మాత్రమే జరుగుతుందన్నది ఇప్పటివరకు ఉన్న అభిప్రాయం. కానీ ఆ తర్వాత కూడా చాలా సమయం ఇది కొనసాగడం శాస్త్రవేత్తలను ఆశ్చర్య పరిచింది. దీంతో ఆసక్తి కొలది వారు జరిపిన పరిశోధనల్లో నోటిలోని ఓ బ్యాక్టీరియా నైట్రేట్లతో జరుపుతున్న రసాయన చర్య ఇందుకు కారణమని స్పష్టమైంది. నైట్రిక్ ఆక్సైడ్ క్షీణించే క్రమంలో నైట్రేట్లు ఏర్పడుతుంటాయి. నోటిలోని కొన్ని రకాల బ్యాక్టీరియా ఈ నైట్రేట్లను కాస్త నైట్రైట్లుగా మార్చి మళ్లీ నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తి అయ్యేందుకు దోహదపడుతుంది. మౌత్‌వాష్ వాడడం వల్ల ఈ బ్యాక్టీరియా నశించిపోతోంది. దీంతో నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తిలో తగ్గుదల నమోదవుతోంది. ఇదే వాసోడైలేషన్ ప్రక్రియ కొనసాగడానికి కారణమని తేల్చారు.





## ఛాతీమంటకు ఆహార ఔషధం!

ఆహారమే ఔషధం! విచిత్రంగా అనిపించినా- కొన్ని సమస్యలకు మందుల కన్నా మనం తినే తిండే బాగా పనిచేస్తుంది. అధ్యయనాలు సైతం ఈ విషయాన్ని నొక్కిచెబుతున్నాయి. ముఖ్యంగా అసిడిటీ, గుండెల్లో మంటకు కూరగాయలు, పండ్లు అధికంగా గల ఆహారం తీసుకోవటం ఎంతగానో తోడ్పడుతున్నట్టు, ఇది మందుల మాదిరిగానే సమర్థవంతంగా పనిచేస్తున్నట్టు తేలటమే దీనికి నిదర్శనం. తిన్న ఆహారం జీర్ణం కావటానికి మన జీర్ణాశయం ఆమ్లాన్ని ఉత్పత్తి చేస్తుంటుంది. అయితే ఈ ఆమ్లం కొందరిలో జీర్ణాశయాన్ని దాటుకొని పైకి గొంతులోకి ఎగదన్నుకొని (రిఫ్లక్స్) వస్తుంటుంది. దీంతో ఛాతీలో మంట, గొంతు నొప్పి, గొంతు బొంగురుపోవటం, విడవకుండా దగ్గు, ముద్ద మింగటంలో ఇబ్బంది, గొంతులో ఏదో తట్టుకున్నట్టు అనిపించటం వంటివి వేధిస్తుంటాయి. రిఫ్లక్స్ సమస్యకు డాక్టర్లు చాలావరకు ఓమిప్రాజోల్ వంటి మందులు ఇస్తుంటారు. కానీ వీటిని దీర్ఘకాలం వాడితే ఎముకలు పెళుసుబారటం వంటి సమస్యల ముప్పు పెరిగే అవకాశముంది. ఈ నేపథ్యంలో ఎగదన్నుకొచ్చే ఆమ్లానికి ఆహారంతోనే కళ్లెం వేయటంపై పరిశోధకులు దృష్టి సారించారు. కొందరికి కూరగాయలు, పండ్లు, పప్పులు, పొట్టుతీయని ధాన్యాలు, గింజపప్పులు (నట్స్) ఎక్కువగానూ మాంసం, పాల ఉత్పత్తులు పరిమితంగానూ తీసుకోవాలని సూచించారు. అలాగే ఆమ్లం ఎగదన్నుకు రావటాన్ని ప్రేరేపించే మద్యం, కాఫీ, టీ, చాక్లెట్, కూల్‌డ్రింకులు, వేపుళ్లు, మసాలాలు, కొవ్వు పదార్థాలకు దూరంగా ఉండాలనీ చెప్పారు. ఇక మరికొందరికి ఆహార నియమాలేవీ లేకుండా మందులు మాత్రమే ఇచ్చి.. ఆరు వారాల తర్వాత ఫలితాలు బేరీజు వేశారు. మందులు వేసుకున్నవారిలో 54% మందిలో ఛాతీలో మంట వంటి లక్షణాలు తగ్గుముఖం పడితే.. కేవలం ఆహార నియమాలు పాటించినవారిలో 63% మందిలో ఇలాంటి లక్షణాలు తగ్గుముఖం పట్టటం విశేషం. అంటే మందుల కన్నా ఆహారమే మరింత బాగా పనిచేసిందన్నమాట. దీంతో మరో ప్రయోజనం ఏంటంటే బరువు కూడా సగటున 4 కిలోల వరకు తగ్గటం! అందువల్ల ఛాతీలోమంటకు ఇలాంటి ఆహార పద్ధతి సమర్థవంతమైన, చవకైన మార్గం కాగలదని నిపుణులు సూచిస్తున్నారు.

## యాంటీఆక్సిడెంట్ పానీయం మీ శరీరంలోని విషాన్ని బయటకు తీయడానికి ఉత్తమ మార్గం

ఈ యాంటీఆక్సిడెంట్ పానీయం మీ శరీరం నుండి విషాన్ని బయటకు తీయడానికి ఉత్తమ మార్గంగా పనిచేస్తుంది. ఒక డిటాక్స్ పానీయం శరీరం నుండి అన్ని విషపదార్థాలను బయటకు తీయడానికి, స్వేచ్ఛా రాడికల్ కార్యకలాపాలను తగ్గించడానికి మరియు మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఆరోగ్యంగా ఉండటానికి వారాంతంలో మీరు తప్పక తీసుకోవలసిన ఒక డిటాక్స్ పానీయం ఇక్కడ ఉంది.

వారాంతంలో కొన్ని ఆహారాలు నిలిపివేయడానికి మరియు విశ్రాంతి తీసుకోవడానికి మరియు మీ ఆహారంలో కొంచెం మోసం చేయడానికి సమయం ఇది. మీకు ఇష్టమైన ఆహారాలు మరియు పానీయాలను తినే ముందు, మీరు ఆరోగ్యంగా ఉండటానికి, మీరు సమతుల్యతను సాధించాల్సిన అవసరం ఉందని గుర్తుంచుకోవాలి మీ శరీరం నుండి విషాన్ని బయటకు తీయడానికి మరియు ఆరోగ్యంగా ఉండటానికి వారాంతంలో మీరు తప్పక త్రాగాల్సిన డిటాక్స్ పానీయం ఇక్కడ ఉంది శుక్రవారం సమీపిస్తున్న కొద్దీ మనమందరం వారాంతపు మూడ్‌లోకి రావడం ప్రారంభిస్తాము. మనము ఇంటి నుండి పనిచేసేటప్పుడు ఇది ఒకేలా ఉండకపోవచ్చు, వారాంతంలో ఇప్పటికీ మీరు ఆరోగ్యంగా ఉండటానికి లేదా బరువు తగ్గడానికి ఒకదాన్ని అనుసరిస్తుంటే మీ ఆహారాన్ని విడదీయడానికి మరియు విశ్రాంతి తీసుకోవడానికి మరియు మోసం చేయడానికి సమయం. ఏదేమైనా, ఈ కార్యకలాపాలన్నీ శరీరంలో విషాన్ని పెంచుకోవడానికి దారితీస్తాయి, ఇది మీ మొత్తం ఆరోగ్యానికి హానికరం. మీరు తినే ఆహారం, మీరు నిద్రపోయే సమయం మీరు తినే ఆహారం, మీరు నిద్రపోయే సమయం మరియు మీరు తీసుకునే పానీయాలు మీ శరీరంలోని టాక్సిన్స్ స్థాయిని ప్రభావితం చేస్తాయి. అందువల్ల, వారాంతంలో మీరు ఆహారం మరియు పానీయాలను ఎక్కువగా తినే ముందు, మీ శరీరం ఆరోగ్యంగా ఉండేలా చూడడానికి ముందు మీరు తప్పక తినవలసిన డిటాక్స్ పానీయం ఇక్కడ ఉంది. మీరు డిటాక్స్ చేయవలసిన అవసరం కొంచెం అనిపించినప్పుడు, వారంలో ఏ రోజునైనా మీరు ఈ పానీయాన్ని తీసుకోవచ్చు. దోసకాయ మరియు టొమాటో డిటాక్స్ పానీయం దోసకాయ అనేది భారతదేశం అంతటా విస్తృతంగా వినియోగించే ఒక కూరగాయ, ముఖ్యంగా వేసవి కాలంలో. దోసకాయలో నీటి శాతం పుష్కలంగా ఉంటుంది, ఇది వేసవి ఆహారానికి అనువైనది.

దోసకాయలో వివిధ యాంటీఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉన్నాయి, ఇది శరీరంలో స్వేచ్ఛా రాడికల్ చర్యను తగ్గించటానికి సహాయపడుతుంది. మరోవైపు, టొమాటోస్ నిజానికి కూరగాయలుగా ఎక్కువగా ఉపయోగించే పండు. ఇది విటమిన్లు మరియు నీటితో సమృద్ధిగా ఉంటుంది మరియు డిటాక్స్ పానీయం కోసం గొప్ప పదార్థంగా చేస్తుంది.

దోసకాయ, టమోటాలు మరియు ఇతర కూరగాయలలో కూడా దోసకాయ, టమోటాలు మరియు ఇతర కూరగాయలలో కూడా కేలరీలు తక్కువగా ఉంటాయి. దోసకాయలో కేవలం 16 కేలరీలు ఉన్నాయి, అయితే మీ రోజువారీ అవసరాలలో 4 శాతం పొటాషియం, 3 శాతం ఫైబర్ మరియు విటమిన్ సి 4 శాతం అందించగలవు. దోసకాయలోని ఇతర పోషకాలు విటమిన్ కె, మెగ్నీషియం, పొటాషియం, మెగ్నీషియం మరియు విటమిన్ ఎ ఒక కప్పు తరిగిన టమోటాలు, మరోవైపు, 32 కేలరీలు మాత్రమే కలిగి ఉంటాయి, కానీ ప్రోటీన్, పొటాషియం, ఫైబర్ మరియు విటమిన్లు అధికంగా ఉంటాయి - ముఖ్యంగా విటమిన్ ఎ మరియు సి. దోసకాయ మరియు టొమాటో డిటాక్స్ పానీయం ఎలా తయారు చేయాలి పానీయం చేయడానికి, దోసకాయను చిన్న ముక్కలుగా కోసి, టమోటాతో కూడా చేయండి. వాటిని బ్లెండర్‌కు జోడించండి. దీనికి కొన్ని పుదీనా ఆకులను కూడా జోడించండి. పుదీనా చాలా ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది మరియు చాలా రిఫ్రెష్ గా ఉంటుంది. మీరు కోరుకుంటే ఉప్పు జోడించండి, కానీ ఉప్పును నివారించడానికి ఇది సిఫార్సు చేయబడింది. ఆరోగ్యకరమైన అలవాట్ల సాధారణ శారీరక శ్రమతో పాటు ఆరోగ్యకరమైన మరియు సమతుల్య ఆహారం బరువు తగ్గడానికి మరియు వ్యాధుల ప్రమాదాన్ని అరికట్టడానికి కీలకం. అయినప్పటికీ, మీకు ఇష్టమైన ఆహారాన్ని తినడం మరియు త్రాగటం ఖచ్చితంగా మంచిది, మీరు మితంగా చేసి ఆరోగ్యకరమైన అలవాట్లను అనుసరించండి.

# తపస్సు చేయడం వల్ల కలిగే ఫలితమేంటి?



పూర్వకాలంలో ఋషులు ఎక్కువకాలం ధ్యానంలోనే గడిపేవారు. అంటే తపస్సు చేస్తుండేవారు. ప్రపంచంతో ఎటువంటి సంబంధం లేకుండా ప్రశాంత వాతావరణంలో కూర్చొని, దేవుడి నామాన్ని స్మరిస్తూ నిరంతర ధ్యానంలోనే వుండేవారు. ఇంతకీ ఈ తపస్సు వల్ల కలిగే లాభం ఏంటి? అని ప్రతిఒక్కరికి సందేహం రాక తప్పదు. ఏదో ఓ మంత్రాన్ని ఉపాసిస్తూ, నిరంతర ధ్యానంలో వుండడమే తపస్సు అనుకోవడం చాలా పొరపాటు. తపస్సు అంటే 'తపన'. ఒక కార్యసాధన కోసం అనుక్షణం తపించడమే 'తపస్సు. అలా తపించడం వల్ల కచ్చితంగా ప్రయోజనం వుంటుంది. ఎందుకంటే.. మనస్సంకల్పానికి ఉన్న శక్తి, బలము ఈ సృష్టిలోనికి లేదు. ఇందుకు ఉదాహరణగా.. ఓ ఆయుధాన్ని చాలాకాలం వాడకుండా ఓ మూల పడేస్తే, అది తుప్పుపట్టి పనికిరాకుండా పోతుంది.


కానీ దాన్ని నిరంతరం వాడుతూంటే పదునుదేలి.. దాని పనితనాన్ని చూపిస్తుంది. అలాగే మనస్సు కూడా. అయితే., ఇక్కడ అందరికి మరో సందేహం రావచ్చు. 'మనస్సు నిరంతరం ఏదో ఒక విషయం గురించి ఆలోచిస్తూనే ఉంటుంది కదా! మరి తపస్సు ఎలా అవుతుంది' అని ప్రశ్న మదిలో కచ్చితంగా పుట్టుకొస్తుంది. అప్పుడు ఓ విషయాన్ని గ్రహించాల్సి వుంటుంది. ఆలోచించడం వేరు, ఆరాటపడడం వేరు. ఏదో ఒక విషయం గురించి ఆలోచించడాన్ని.., ఆరాటపడడం అనరు.

చంచలమైన మనస్సును నియంత్రించి, ఒక నిర్దిష్ఠమైన లక్ష్యాన్ని దానికి నిర్దేశించి., ఆ దిశగా మనసును మళ్ళించడానికి పడే ఆరాటాన్నే.. 'తపస్సు' అంటారు. అది మంచి అయితే మంచి ఫలితాన్ని.., చెడు అయితే చెడు ఫలితాన్ని తప్పకుండా ఇస్తుంది. అందుచేతనే తపస్సు చేసే సాధకుడు మంచినే ఆశించి., విశ్వశాంతిని కాంక్షిస్తూ తపస్సు చేయాలి. అదే నిజమైన తపస్సు. ఇందుకు ప్రకృతి పరమైన ఆధారం కూడా వుంది. అదే.. సృష్టిలో అందమైన కీటకం 'సీతాకోకచిలుక'.

**తపస్సుకు ప్రకృతి పరమైన ఆధారం :**

సాధారణంగా ఒక ప్రాణి నుంచి అదే విధమైన ప్రాణి పుడుతుంది. కానీ.. సీతాకోకచిలుక పెట్టే గ్రుడ్ల నుంచి సీతాకోకచిలుకలు రాకపోగా గొంగళిపురుగులు వస్తాయి. అవి చూడడానికి చాలా అసహ్యంగా ఉంటాయి. ఆ దశలో అది రాళ్ళలో, రప్పల్లో, తిరుగుతూ... ఆకులు తింటూ కాలం గడుపుతుది. కొంత కాలం గడిచాక తన జీవితం మీద రోత కలిగి... ఆహార, విహారాలు త్యజించి, ఎవ్వరికీ కనిపించని ప్రదేశనికి వెళ్లిపోయి., తన చుట్టూ ఓ గూడు నిర్మించుకుని, తపస్సమాధి స్థితిలోకి వెళ్లిపోతుంది. అలా కొంతకాలం గడిచాక, దాని తపస్సు ఫలించాక అది తన గూడు చీల్చుకుని బయటకు వస్తుంది. అప్పుడది గొంగళిపురుగులా కాకుండా అందమైన సీతాకోకచిలుకలా వస్తుంది. ఆకులు, అలములు తినకుండా. పూవుల్లో ఉండే మకరందాన్నే తాగుతుంది. ప్రకృతి ధర్మానికి కట్టుబడి గ్రుడ్లు పెట్టిన మరుక్షణం ఈ సంసార జగత్తులో చిక్కుకోక మరణిస్తుంది. అదీ తపస్సు ఇచ్చే ప్రతిఫలం. అలాగే తపస్సిద్ధి పొందిన మానవుడు ఈ సంసార లంపటంలో చిక్కుకోకుండా భగవన్నామామృత పానంతో తరిస్తాడు

# రాశిఫలాలు




**మేషం**

విందులు, వినోదాలకు దూరంగా ఉండటం మంచిది. ఆకస్మిక ధననష్టం కలిగే అవకాశం ఉంది. మానసిక ఆందోళనతో ఉంటారు. కుటుంబంలో మార్పును కోరుకుంటారు. ప్రతి చిన్న విషయంలో ఆటంకాలు ఎదురవుతాయి. ఆరోగ్యం గురించి ప్రత్యేక శ్రద్ధ అవసరం.

**వృషభం**

తోటివారితో విరోధం ఏర్పడకుండా జాగ్రత్త వహించడం మంచిది. వ్యాపార మూలకంగా ధననష్టం కలిగే అవకాశాలు ఉన్నాయి. వృధా ప్రయాణాలు ఎక్కువ చేస్తారు. కుటుంబ విషయాల్లో అనాసక్తితో ఉంటారు. స్త్రీలు విశ్రాంతి తీసుకోవడం అవసరం.

**మిథునం**

రుణప్రయత్నాలు ఫలిస్తాయి. కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉండకపోవడంతో మానసిక ఆందోళన చెందుతారు. స్త్రీలకు స్వల్ప అనారోగ్య బాధలు ఉంటాయి. బంధు, మిత్రులతో జాగ్రత్తగా ఉండటం మంచిది.

**కర్కాటకం**

కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి. ఆకస్మిక ధననష్టం కలిగే అవకాశం ఉంటుంది. వృధా ప్రయాణాలెక్కువ చేస్తారు. బంధు, మిత్రులతో కలహించుకోకుండా జాగ్రత్తగా ఉండటం మంచిది. వృత్తి, ఉద్యోగరంగాల్లో సహనంవహించక తప్పదు.

**సింహం**

నూతన వ్యక్తులను నమ్మి మోసపోరాదు. సంఘంలో అప్రతిష్ఠ రాకుండా జాగ్రత్తపడటం మంచిది. ప్రయత్నకార్యాలకు ఆటంకాలు ఎదురవడంతో ఇబ్బంది పడతారు. దైవదర్శనానికి ప్రయత్నిస్తారు. రుణప్రయత్నాలు ఆలస్యంగా ఫలిస్తాయి. సోదర వైరం కలిగే అవకాశం ఉంటుంది.

**కన్య**

స్థిరాస్తులకు సంబంధించిన విషయాల్లో సమయస్ఫూర్తి అవసరం. నిరుత్సాహంగా కాలం గడుస్తుంది. అపకీర్తి వచ్చే అవకాశం ఉంటుంది. ఇతరులకు అపకారం కలిగించే పనులకు దూరంగా ఉండటం మంచిది. పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తే అనారోగ్య బాధలు ఉండవు.

**తుల**

ప్రయత్నం మేరకు స్వల్ప లాభం ఉంటుంది. వృథా ప్రయాణాలు ఎక్కువగా చేస్తారు. వ్యాపార రంగంలో లాభాలు ఉంటాయి. రుణప్రయత్నాలు చేయవలసి వస్తుంది. నూతన కార్యాలకు శ్రీకారం చుడతారు. బంధు, మిత్రుల సహకారం ఆలస్యంగా లభిస్తుంది.

**వృశ్చికం**

వృత్తిరీత్యా అనుకూల స్థానచలనం ఉంటుంది. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతారు. పోట్లాటలకు దూరంగా ఉండటం మంచిది. అనారోగ్య బాధలను అధిగమించడానికి ఔషధసేవ తప్పదు. స్థిరాస్తులకు సంబంధించిన విషయాల్లో తొందరపాటు పనికిరాదు.

**ధనుస్సు**

కుటుంబమంతా సంతోషంగా ఉంటారు. గతంలో వాయిదావేసిన పనులన్నీ పూర్తిచేసుకుంటారు. సంపూర్ణ ఆరోగ్యం ఏర్పడుతుంది. స్థిరనివాసం ఉంటుంది. వ్యవసాయ మూలకంగా లాభాలను పొందుతారు. ప్రయత్న కార్యాలన్నీ ఫలిస్తాయి. సూక్ష్మ విషయాలను గ్రహిస్తారు.

**మకరం**

కోరుకునేది ఒకటైతే జరిగేది మరొకటవుతుంది. అనారోగ్య బాధలు స్వల్పంగా ఉన్నాయి. వేళ ప్రకారం భుజించడానికి ప్రాధాన్యమిస్తారు. చంచలంవల్ల కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. మనోనిగ్రహానికి ప్రయత్నించాలి. పిల్లలపట్ల ఏమాత్రం అశ్రద్ధ పనికిరాదు.

**కుంభం**

కుటుంబ పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి. సహనంవహించడం అన్నివిధాలా మేలు. బంధు, మిత్రులతో విరోధం ఏర్పడకుండా జాగ్రత్తపడటం మంచిది. అనవసర ధనవ్యయంతో రుణప్రయత్నాలు చేయాల్సి వస్తుంది. అనారోగ్య బాధలకు ఔషధసేవ అవసరం.

**మీనం**

కుటుంబంలో చిన్నచిన్న గొడవలు వచ్చే అవకాశం ఉంది. పరిస్థితిని మీ అదుపులో ఉంచుకోండి. ప్రయాణాల్లో అప్రమత్తత అవసరం. ఆర్థిక ఇబ్బందులను అధిగమించడానికి రుణప్రయత్నాలు చేస్తారు. బంధు, మిత్రుల సహాయ సహకారాలు ఆలస్యంగా లభిస్తాయి.

# గుడిలో ప్రదక్షిణలు ఎందుకు చేస్తారు?



గుడికి వెళ్లిన ప్రతివారూ ప్రదక్షిణలు చేస్తారు. ప్రదక్షిణలు రెండు రకాలుగా చేస్తాం – ఒకటి ఆత్మ ప్రదక్షిణ అయితే, మరొకటి గర్భగుడి లేదా విగ్రహం చుట్టూ తిరుగుతూ ప్రదక్షిణ చేస్తాం. అయితే చాలామందికి ఇది ఒక జవాబు దొరకని అంతుచిక్కని ప్రశ్నగా మారవచ్చు. గుడిలో వున్న దేవుడికి నమస్కారం పెడుతూ మనస్సులో మనం ఏదైనా కోరిక కోరుకుంటాం. ఆయనకు నైవేద్యం కింద కొబ్బరికాయలు లేదా పువ్వులను సమర్పిస్తాం. అయితే దేవుడితో నేరుగా సంబంధం లేని మనకు ఈ ప్రదక్షిణలు చేయావలసిన ఏముందని కొంతమందికి సందేహం కలగవచ్చు. దీనికి జవాబుగా పండితులు ఈ విధంగా విశ్లేషిస్తారు. "మనకు కనిపించే సృష్టికి ఆతిథ్యమిస్తున్న భూమి తన చుట్టూ తాను ప్రదక్షిణలు చేస్తూ వుంటుంది. భూమి ఈ విధంగా ప్రదక్షిణలు చేయడం వల్ల తనకు శక్తి వస్తుందా లేక తన శక్తిని నిలబెట్టుకోవడం కోసం ప్రదక్షిణలు చేస్తోందా..? అనే విషయం పక్కన బెడితే, భూమి ప్రదక్షిణ చేయకుండా వుంటే మరుక్షణమే ఏమైనా జరగవచ్చు. సృష్టి మొత్తం నాశనం కావచ్చు. అదేవిధంగా సూర్యుని చుట్టూ భూమి ప్రదక్షిణం చేస్తోంది. ఫలితంగా జీవరాశి మనుగడకు సూర్యునినుంచి శక్తిని పొందుతోంది. ఈ విధంగా భూమి ఆత్మప్రదక్షిణలు చేస్తూ, సూర్యుని చుట్టూ ప్రదక్షిణలు చేస్తోంది. అలాగే భక్తులు కూడా ఆత్మప్రదక్షిణలు చేయటం, విగ్రహం చుట్టూ తిరగడం పైన చెప్పిన విషయాలే సూచికగా వుంటాయి. ఇలా భ్రమణం చేయడం వల్ల దేవుని నుంచి అతీతమైన జ్ఞానశక్తిని పొందడమే గాక, మనస్సుకు – శరీరానికి కూడా మేలు చేస్తుంది. దీనిని గుర్తించబట్టే కొన్ని తరాల నుండి కేవలం హిందువులు మాత్రమే ఇలా ప్రదక్షిణలు చేసే ఆచారాన్ని పాటిస్తూ వచ్చారు.

**ఎన్నిసార్లు చేయాలి?**

ప్రదక్షిణలు ఎన్నిసార్లు చేయాలనే విషయంపై ఇంతవరకు ఎవ్వరూ ఖచ్చితమైన నిర్ణయం తీసుకోలేదు, చేయలేదు కూడా. కొందరు మూడుసార్లు చేయాలని చెబితే, మరికొందరేమో అయిదు లేదా పదకొండు సార్లు చేయాలని సూచిస్తారు. ఇక్కడ ఒక విషయాన్ని గమనిస్తే.. ఎన్ని ప్రదక్షిణలైనా కానీ అవి బేసిసంఖ్యలో మాత్రమే వుంటాయి. అంటే 3, 5, 11, ఇలా అన్నమాట! ఇలా ఎందుకు నిర్ణయించారనేది ఇంతవరకు జవాబు దొరకని ప్రశ్న! ఏ దేవుడి గుడికెళ్లే, ఆ గుడికి సంబంధించిన స్త్రోత్రం పఠిస్తూ ప్రదక్షిణలు చేయాలి. మనస్సు కేంద్రీకరించి ప్రదక్షిణ చేయడం చాలా ముఖ్యం! అలాగే స్త్రోత్రం మొత్తం తెలియాల్సిన అవసరం కూడా లేదు.

# త్రికరణశుద్ధిగా ఆలయానికి రావాలట.. లేకుంటే తేనెటీగలు తరిమేస్తాయట.. ఎక్కడుందా వింత ఆలయం..?






పశ్చిమ ప్రకాశం జిల్లా ప్రాంతంలో ఆ ఆలయం విశేషాలకు పెట్టింది పేరు. శనివారం మాత్రమే ఆ ఆలయం తెరుస్తారు. ఈ ఆలయానికి ఎలా పడితే అలా రాకూడదట. శుచి, శుద్ధి లేకుండా వచ్చారో, అక్కడి తేనేటీగలు వెంటపడి మరీ తరుముతాయట.త్రికరణశుద్ధిగా ఆలయానికి రావాలట.. లేకుంటే తేనెటీగలు తరిమేస్తాయట.. ఎక్కడుందా వింత ఆలయం..?

%పశ్చిమ ప్రకాశం జిల్లా ప్రాంతంలో ఆ ఆలయం విశేషాలకు పెట్టింది పేరు. శనివారం మాత్రమే ఆ ఆలయం తెరుస్తారు. ఈ ఆలయానికి ఎలా పడితే అలా రాకూడదట. శుచి, శుద్ధి లేకుండా వచ్చారో, అక్కడి తేనేటీగలు వెంటపడి మరీ తరుముతాయట. నల్లమల అటవీ ప్రాంతంలో ప్రకృతి అందాల నడుమ ఈ ఆలయం కొలువుతీరి ఉంటుంది. సుదూర ప్రాంతాల నుంచి ఈ ఆలయానికి భారీగా తరలివస్తుంటారు. ఈ ఆలయానికి ఆ ప్రాంతంలో ఎంతో ప్రత్యేకత ఉంది. ఈ ఆలయానికి వచ్చే భక్తులు శుద్ధిగా రాకపోతే ఆలయ ప్రాంగణంలో ఉండే తేనేటీగలు కుట్టి తరిమేస్తాయని భక్తులు ఇక్కడ ప్రగాఢంగా నమ్ముతారు. అంతేకాదు ఈ విషయం ఎన్నో మార్లు అక్కడ జరిగిందట. అందుకే భక్తులు ఈ ఆలయానికి వచ్చేటప్పుడు ఎంతో నిష్టగా, త్రికరణ శుద్ధిగా వచ్చి ఆ ఆలయాన్ని దర్శించుకుంటారు. ఇంతకు ఆ ఆలయం ఏంటో%ా%. ఆ ఆలయంలో కొలువుతీరిన దేవుడు ఎవరో తెలుసుకోవాలంటే%ా% ఈ కథనం చదివేయండి..!

ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజకవర్గంలోని రాచర్ల మండలం జేపీ చెరువు గ్రామ సమీపంలో ఉన్న శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి ఆలయం ప్రకృతి అందాలకు పెట్టింది పేరు. నల్లమల అటవీ ప్రాంతంలో ఉండే ఈ ఆలయానికి భక్తులు ప్రతి శనివారం భారీగా తరలి వస్తారు. ప్రకాశం జిల్లా నుంచే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి కూడా ఈ ఆలయానికి వస్తుంటారు. ఆలయ సమీపంలో ఉన్న నీటి గుండం ఈ ఆలయానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది.

ఇక్కడ కొలువైన దేవుడిని సాక్షాత్తు శ్రీమహావిష్ణువు అవతారమని భక్తులు భావిస్తారు. శ్రీమహావిష్ణు రూపం ఇక్కడ శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి రూపంలో వెలసినట్లుగా ప్రజలు ప్రగాఢంగా నమ్ముతారు. స్వామివారిని దర్శించుకునేందుకు ప్రతి శనివారం భక్తులు భారీగా వస్తుంటారు. కానీ ఈ ఆలయానికి వచ్చే భక్తులు శుద్ధిగా లేకపోతే ఆలయ ప్రాంగణ పరిసర ప్రాంతాలలో ఉన్న తేనెటీగలు వారిని కుట్టి ఆలయ ఆవరణలో నుంచి తరిమేస్తాయని ఇక్కడికి వచ్చే భక్తులు ప్రగాఢంగా నమ్ముతారు. అంతేకాదు ఈ విషయం ఎన్నో సార్లు నిరూపితమైందని ఇక్కడికి వచ్చే భక్తులు చెబుతారు.

తేనెటీగలు ముక్కుమ్మడిగా దాడి చేసేటప్పుడు గోవింద గోవింద అంటూ నామస్మరణ చేస్తే ఆ తేనెటీగలు కుట్టవని భక్తులు నమ్ముతారు. అలాగే తేనెటీగలు కుట్టే సమయంలో ఆలయ సమీపంలో ఉన్న నీటి గుండంలో దిగడం వల్ల కూడా తేనెటీగలు కుట్టవని భక్తులు చెబుతారు. ప్రతి వేసవికాలంలో ఇక్కడ శ్రీ నెమలి గుండ్ల రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. స్వామివారికి స్థానిక ప్రజాప్రతినిధులు పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. ముఖ్యంగా ఈ ఆలయంలో ప్రతి శనివారం ప్రత్యేక పూజలు జరుగుతాయి.ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ప్రతి శనివారం ఈ ఆలయం తెరచి ఉంటుంది. దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో ఈ ఆలయం ఉండడంతో మిగతా రోజుల్లో భక్తులకు అధికారులు అనుమతి ఇవ్వరు. అంతేకాకుండా ఈ ప్రాంతంలో వర్షాలు కురిసిన సమయంలో కూడా భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఆలయ దర్శనానికి భక్తులకు అనుమతి ఉండదు. ఈ ఆలయానికి గిద్దలూరు నుంచి అంబవరం, వెలుపల్లి గ్రామాల మీదుగా జేపీ చెరువు గ్రామానికి చేరుకోవచ్చు. అంతేకాకుండా రాచర్ల మండలంలోని అన్నం పల్లె గ్రామం మీదుగా కూడా జేపీ చెరువు గ్రామానికి వెళ్ళవచ్చు. ప్రతి శనివారం భక్తులు ఆలయాన్ని దర్శించుకునేందుకు ఏపీఎస్ఆర్టీసీ సంస్థ ప్రత్యేక బస్సులు కూడా నడుపుతుంది.

# దోపిడీ రహిత సమాజం కోసం.. పునరంకితమవుదాం

**వందేళ్ల కిందట మన దేశంలో మొట్టమొదటిసారిగా మే డే జరుపుకున్నాం. 1923లో మే డే సందర్భంగా మద్రాస్ మెరీనా బీచ్‌లో కామ్రేడ్ సింగరవేలు ఎర్రజెండా ఆవిష్కరించారు. అయితే నేడు మన కార్మిక వర్గం తిరిగి బ్రిటిష్ వలస పాలన నాటి పరిస్థితులలోకి నెట్టివేయబడుతోంది. ఎనిమిది గంటల పని, 8 గంటల విశ్రాంతి, 8 గంటల స్వేచ్ఛాధీనం కోసం చేసిన పోరాటానికి చిహ్నం మేడే. కార్మిక వర్గ పోరాటాలు, త్యాగాల ఫలితంగానే 8 గంటల పని విధానం ఏర్పడింది. గరిష్టంగా రోజుకి 8 గంటల పని, వారానికి 48 గంటల పని వుండాలని 1919లో జరిగిన ఐఎల్‌ఓ (అంతర్జాతీయ కార్మిక సంస్థ) మొదటి సమావేశం నిర్ణయించింది. అంతేగాదు, కార్మికులు వర్గపోరాటం ద్వారా మాత్రమే మెరుగైన పని పరిస్థితులను సాధించుకోగలిగారు. సంఘాన్ని ఏర్పాటుచేసుకునే హక్కు, సమ్మె చేసే హక్కు కూడా వారు పొందగలిగారు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే 1948లో ఫ్యాక్టరీల చట్టం రూపొందించబడింది. స్వాతంత్ర్య పోరాటంలో చురుగ్గా పాల్గొన్న కార్మికవర్గ ఆకాంక్షలు కొంతమేరకు ప్రతిబింబించేలా పని గంటలకు సంబంధించిన కొన్ని సెక్షన్లను ఈ చట్టంలో పొందుపరిచారు. అయితే, పెట్టుబడిదారుల లాభాల పెంపుకోసం ఏర్పడిన నయా ఉదారవాద పాలనలో పని గంటలను పెంచడం ద్వారా, వారు కష్టపడి సాధించుకున్న హక్కులపై దాడి చేయడం ద్వారా కార్మికులను దోచుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి.**

మోడీ ప్రభుత్వం ఆమోదించిన నాలుగు లేబర్ కోడ్లలో ఒకటైన ఉపాధి భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితులకు సంబంధించిన నిబంధనల విషయమై సంస్థలకు మినహాయింపునిచ్చే అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఇస్తున్నది. ఆ వెంటనే పలు రాష్ట్ర ప్రభుత్వాలు పని గంటలను 8 నుంచి 12కు పెంచుతూ ఫ్యాక్టరీ చట్టాన్ని సవరించాయి. అయితే కార్మికుల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో వాటిలో కొన్ని రాష్ట్రాలు వెనక్కి తగ్గాయి. ఈ క్రమంలోనే బిజెపి పాలనలో వున్న కర్ణాటక, డిఎంకె నాయకత్వంలోని తమిళనాడు ప్రభుత్వం కార్మికుల పనిగంటలను పెంచేలా ఫ్యాక్టరీల చట్టాన్ని సవరించాయి. కార్మిక సంఘాలతో పాటు పాలక డిఎంకె మిత్రపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించడంతో తమిళనాడు ముఖ్యమంత్రి బిల్లును నిలిపివేస్తున్నట్టు ప్రకటించాల్సి వచ్చింది. కార్మికుడి నుంచి మరింత శ్రమను పిండుకోవాలన్నా, యజమాని లాభాలను మరింత పెంచుకోవాలన్నా పని గంటల పెంపు ముఖ్య సాధనంగా ఉపయోగపడుతుందన్నది తెలిసిన విషయమే.ద్రవ్యోల్బణం పెరిగిపోతోంటే మరీ ముఖ్యంగా ఆహారం, చమురు ధరలు పెరిగిపోతోంటే...అమెరికా, బ్రిటన్, అనేక యూరోపియన్ యూనియన్ దేశాలలో నిజవేతనాలు పడిపోతున్నాయి. బ్రిటన్‌లో జీవన ప్రమాణాలు 2022లో దారుణంగా పడిపోయాయి. భారత పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన 2022-23 ఆర్థిక సర్వే ప్రకారం గత రెండేళ్లలో సుమారు 36.5 కోట్ల మంది గ్రామీణ కార్మికుల నిజవేతనాలు స్తబ్దుగా వున్నాయి. 2014-15 నుంచి 2021-22 మధ్య నిజ వేతనాల వృద్ధి రేటు ఏడాదికి ఒక్క శాతం కంటే తక్కువగా నమోదైంది.

ప్రపంచవ్యాప్తంగా కార్మకవర్గం మేడే జరుపుకుంటున్న ఈ సందర్భంలో...పెట్టుబడిదారీ దేశాలలో 8 గంటల పని దినంతో పాటుగా కష్టపడి సాధించుకున్న హక్కులన్నీ దాడికి గురవుతున్నాయి. వేతనాలు, బోనస్‌లు, పింఛన్ల కోతకు గురవుతున్నాయి. పూర్తి పెన్షన్ పొందేందుకు రిటైర్మెంట్ వయసు పెంచుతున్నారు. కార్మిక సంఘాల హక్కులపై, మరీ ముఖ్యంగా సమ్మె చేసే హక్కుపైన దాడి జరుగుతోంది.

వ్యవస్థాగత సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న పెట్టుబడిదారీ వ్యవస్థ దాని నుంచి బైటపడే పరిష్కార మార్గాన్ని ఇప్పటికీ కనిపెట్టలేకపోయింది. కార్మిక వర్గం, శ్రమ జీవులు సృష్టించిన అపార సంపదను కొన్ని ధనిక దేశాలలో కొద్దిమంది స్వాధీనం చేసుకుంటున్నారు. అపూర్వమైన శాస్త్రసాంకేతిక పురోగతులను ప్రజా ప్రయోజనాల కోసం గాక, బడా కార్పొరేట్లు, బహుళజాతి కంపెనీల లాభాల కోసం వినియోగిస్తున్నారు. 1970లలో పెట్టుబడిదారీ సంక్షోభానికి పరిష్కారంగా తీసుకొచ్చిన నూతన ఆర్థిక విధానం విఫలమైనట్టుగా చాలా చోట్ల అంగీకరిస్తున్నారు. సంపద



సృష్టికర్తలైన కార్మికులకు, ఆ సంపదను సొంతం చేసుకొనే బడా పెట్టుబడిదారులకు మధ్య తీవ్రమౌతున్న వైరుధ్యాలకు పరిష్కారాన్ని కనుగొనలేకపోతున్నట్లు పెట్టుబడిదారీ విధానం గ్రహించింది.

ఈ తీవ్ర వైరుధ్యాలు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న అన్ని రకాల భారీ పోరాటాలలోనూ కనిపిస్తున్నాయి. రవాణా కార్మికులు, రైల్వే కార్మికులు, నర్సులు, డాక్టర్లతో సహా ఇతర ఆరోగ్య రంగ కార్మికులు, టీచర్లు, లెక్చరర్లు, విద్యారంగ ఉద్యోగులు, రిటైల్ రంగ కార్మికులు, ప్రభుత్వ రంగ ఉద్యోగులు, ఆటోమొబైల్ కార్మికులు, అమేజాన్, గూగుల్, స్టార్‌బక్స్ కార్మికులు, గిగ్ వర్కర్లు తదితరులు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, గ్రీస్...ఇతర అనేక దేశాలలో మునుపెన్నడూ లేని విధంగా సుదీర్ఘ సమ్మెలకు, అపూర్వమైన పోరాటాలకు దిగుతున్నారు.

మన దేశానికి వచ్చేసరికి 2022 మార్చిలో పది కేంద్ర కార్మిక సంఘాలు ఐక్య వేదికను ఏర్పాటు చేసుకుని రెండు రోజుల పాటు సమ్మె చేశాయి. ఇదిగాక బొగ్గు కార్మికులు, విద్యుత్, స్టీల్, బ్యాంకు, బీమా, స్కీమ్ వర్కర్లు, ప్రభుత్వ ఉద్యోగులు రంగాల వారీగా పోరాటాలు చేపడుతున్నారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగాను, ఇతర డిమాండ్ల సాధన కోసం సమ్మెలు చేస్తున్నారు. ఈ పోరాటాల ధాటికి నూతన ఆర్థిక విధానాలు కొంత మేరకు వెనకపట్టు పట్టాయి. లేబర్‌కోడ్లు పార్లమెంట్‌లో పాసై మూడు సంవత్సరాలైనప్పటికీ వాటిని ప్రకటించలేకపోయింది. స్కీమ్ వర్కర్లు పోరాటాల ద్వారా వేతనం, ఇతర బెనిఫిట్లను సాధించుకోగలిగారు. పేదలకు, మరీ ముఖ్యంగా మహిళలు పిల్లలకు సేవ చేసే ఈ పథకాలను ప్రైవేటీకరించకుండా, నిర్వీర్యం చేయకుండా అడ్డుకోగలిగారు. సంయుక్త కిసాన్ మోర్చా నాయకత్వాన రైతాంగం చేపట్టిన చారిత్రిక పోరాటంతో మోడీ ప్రభుత్వం దిగివచ్చి మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేయాల్సి వచ్చింది.

సంపద సృష్టికర్తలైన కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు తమ ఉమ్మడి సమస్యలపై పోరాడేందుకు కలిసికట్టుగా ముందుకొస్తున్నారు. నేడు కేంద్రంలో అధికారంలో వున్న మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం దూకుడుగా అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాలే వారి సమస్యలకు మూల కారణం. అందుకే వీటికి వ్యతిరేకంగా సిఐటియు, ఎఐకెఎస్, ఎఐడబ్ల్యుయు ఏప్రిల్ ఐదవ తేదీన భారీ మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ర్యాలీని నిర్వహించాయి. అయితే, మన దేశంతోపాటు ప్రపంచ స్థాయి అనుభవాలను చూసినట్లయితే కేవలం పోరాటాలే సరిపోవు. నాయకత్వానికి నయా ఉదారవాద విధానాల పట్ల స్పష్టమైన ప్రత్యామ్నాయ దృక్పథం లేకపోవడాన్ని...

దోపిడీ పెట్టుబడిదారీ వ్యవస్థకు చెందిన మితవాద శక్తులు అవకాశంగా తీసుకుని ప్రజల్లో వున్న అసంతృప్తి నుంచి ప్రయోజనం పొందుతున్నాయి. ఫ్రాన్స్, ఇటలీ, హంగేరి, పోలాండ్, నెదర్లాండ్స్...వంటి అనేక యూరోపియన్ దేశాలలోను, అమెరికాలోను ఇదే విధంగా జరిగింది. మన దేశంలో ఆర్‌ఎస్‌ఎస్ నేతృత్వంలోని మతతత్వ విభజన శక్తులు లాభం పొందుతున్నాయి. మితవాద శక్తులు ఉదారవాదాన్ని వ్యతిరేకించకుండా...కులం, మతం, జాతి, భాష పేరిట శ్రామికుల మధ్య చిచ్చు పెట్టి ఐక్య పోరాటాలను బలహీన పరుస్తున్నాయి. భారత దేశంలో మనం చూస్తున్నట్టుగా పాలక వర్గాలు మితవాద శక్తులకు మద్దతునిస్తున్నాయి. అపఖ్యాతి పాలైన ఉదారవాదానికి స్పష్టమైన ప్రజానుకూల ప్రత్యామ్నాయాన్ని కలిగివున్న వామపక్షాలు పోరాటాల్లో గెలుపొందకూడదన్నదే వాటి లక్ష్యంగా వుంది.

అందుకే, తమ తక్షణ సమస్యలైన పని గంటలు, వేతనాలు, సాంఘిక భద్రత, పని ప్రాంత హక్కులు వంటి వాటికి...ఈ విధానాలను పెంచి పోషించే నయా ఉదారవాద రాజకీయాలకు మధ్య గల సంబంధాన్ని కార్మికులకు, ప్రజలకు తెలియచేయాల్సిన అవసరం ఎంతైనా వుంది. కార్మిక వర్గానికి, శ్రమజీవులకు తమ తక్షణ శత్రువు ఎవరో మిత్రుడు ఎవరో తెలుసుకునేలా చేయాలి. వారి అసలు శత్రువులైన నయా ఉదారవాద విధానాలకు, దోపిడీ పెట్టుబడిదారీ వ్యవస్థకు, పాలక- కాషాయ-కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా పోరు సల్పేలా దిశానిర్దేశం చేయాలి. దోపిడీ రహిత సమాజాన్ని సాధించుకునే దిశగా కదలాలి. కష్టపడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవడానికి మాత్రమే కాకుండా...పెట్టుబడిదారీ వ్యవస్థ నుండి మొత్తం సమాజాన్ని విముక్తి చేయడం కోసం పునరంకితమవుదాం. 2023 మేడే నాడు మనం చేస్తున్న ప్రతిజ్ఞ ఇది.

# ప్రపంచీకరణపై సంధించిన కవితాస్త్రం

**అనునిత్యం మనిషిని సమ్మోహనపరుస్తూనే ఇప్పుడు ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న అతిపెద్ద సమస్య అయిపోయింది ప్రపంచీకరణ. జనజీవితమంతా మెల్లమెల్లగా దాని వ్యామోహపు కోరల్లో చిక్కుకొని దాని ఉక్కు పిడికిలిలో బిగుసుకుపోతూవుంది. అది చాప కింద నీరులా ప్రపంచ మంతా ఆక్రమించుకుంటూ వుంటే మనిషి దానికి దాసోహమైపోయి తన అస్తిత్వాన్నే కోల్పోతున్నాడు. ప్రపంచీ కరణ ఆవాహనతో మన సంపదే మనకు దూరమైపోతూ వుంది. మన హృదయాల్ని స్పృశించే అనుబంధాలు ఆర్థిక బంధాలుగా మారిపోతున్నాయి. ప్రపంచీకరణ ధాటికి కవిత్వమూ నిరసన వెల్లువవుతోంది. అగ్రరాజ్యాల సామ్రాజ్యవాద దాహానికి చిన్నదేశాలు దాసోహమయ్యే వైనాన్ని అది తూర్పారబడుతోంది. ప్రపంచీకరణ నీడలో మనుగడ సాగిస్తున్న మనిషి జీవితం విలువలు కోల్పోవడాన్ని అది ఎత్తిచూపుతోంది. గ్లోబలైజేషన్ ఉక్కుపాదాల కింద నలిగిపోతున్న జనజీవితాల విషాదాన్నీ, పైకి కనిపించే పూల దరహాసం వంటి మోజులో పడి పతనమైపోతున్న సంస్కృతిని చూసి కవిత్వం కన్నీళ్ళ పర్యంతమై పోతోంది. రోజురోజుకూ సహజ సౌందర్యాలను కోల్పోతూ కృత్రిమత్వాన్ని నింపుకుంటున్న మన పల్లెల దీనస్థితిని అది దృశ్యమానం చేస్తూ ప్రపంచీకరణ పట్ల వుండవలసిన అప్రమత్తతను ప్రమాద హెచ్చరికలా గుర్తుచేస్తూ వుంది.**



‘భారతదేశం అట్లాంటిక్ మహాసముద్రం మీదికి ఒరిగి పోతోంది’ అంటూ మూడు వాక్యాల్లో సామ్రాజ్యవాదపు వికటాట్టహాసాన్ని ధ్వనింపజేశాడు కవివరేణ్యుడు అద్దేపల్లి రామమోహనరావు. సామ్రాజ్యవాద దాహానికి అట్లాంటిక్ మహాసముద్రం ప్రతీక అయింది. మనిషికి ముంచుకొచ్చే ప్రమాదానికి సముద్రం సంకేతమైంది.

‘ఇలా వుంటుందనుకోలేదు/ఉరితాడు
ఇంత అందంగా వుంటుందనుకోలేదు
ఒకర్నుంచి ఒకరిని వేరుచేసి
ఇంటినిండా శ్మశానం చేస్తుందనుకోలేదు
అందరం ఒకే ఇంటిలో వుంటాం
ప్రక్కప్రక్కనే కూర్చొనున్నా
ఒకరితో ఒకరం మాట్లాడుకోలేం
ఇల్లంతా పరచుకున్న రంగుల్లో
ఊపిరాడక మునకవేస్తుంటాం’
(‘ఉరితాడు’ ఖండిక నుంచి)

అంటూ ఉరితాడ్కె మానవజీవితాన్ని కబళిస్తూ మనిషి అనుభూతుల్నీ, అనుబంధాల్ని పూర్తిగా తన వశం చేసుకుంటున్న ప్రపంచీకరణ పదఘట్టనల ఉధృతాన్ని వర్ణిస్తాడు వర్తమాన కవి ఆశారాజు. ప్రపంచీకరణ విసిరిన అందమైన సాంకేతికత వలలో చిక్కుకుని విలవిలలాడు తోంది మానవ జీవితం. మన శరీరాలు మాత్రం పక్కపక్కనే వున్నా ఆప్యాయంగా మాట్లాడుకోలేని మన మనసులు మాత్రం ఆ సాంకేతికతకు కనెక్టు అయిపోయి వుంటుంది. మన ఆప్యాయతల్నీ, అనుబంధాల్నీ రంగరంగుల చానళ్ల రూపంలో, ఎన్నో హంగుల సోషల్ మీడియా యాప్‌ల రూపంలో హరించివేయడానికి మనమధ్యే పొంచివుంటుంది ప్రపంచీకరణ. అవును%ఔా%దానికి ఉరితాడును మించిన ప్రతీక ఏముంటుంది!? అది మనిషి నిండా కృత్రిమత్వాన్ని, యాంత్రికతనూ నింపేస్తూ అతనిలోని అసల్కెన స్పృహను మాయం చేసేస్తూవుంది. ఆ యాంత్రికతలోనే మనిషి కొట్టుమిట్టాడుతూ మనిషితనాన్నే కోల్పోతూ వుంటాడు. అందుకే మనచుట్టూ అన్నీ వున్నా, మనచుట్టూ అందరూ వున్నా ఎవరూ లేనితనంతో మనం తెచ్చిపెట్టుకున్న శ్మశాన వైరాగ్యాన్ని అనుభవిస్తుంటాం. మనల్ని ఆవహించేసిన టెక్నాలజీలో ఊపిరి తీసుకోవడం కూడా కష్టమైపోతోంది.

‘చురుకుదారాలను ఒంటికి చుట్టుకొని
పెరటిబావి దగ్గర జలకాలాడిన
జ్ఞాపకాల ఊట ఒకటుండేది
జీవన వ్యాసార్థాలకు అటూ ఇటూ
గంటలమోతలేని రెక్కల విహారం
పక్షుల్ని కర్ణభేరీలకు తగిలించుకొని
లోపలి లోకాన్ని మేల్కొలిపే ప్రభాతగానం
కావిట్లో తెచ్చిన చెరువు చేవ్రాలును
వసారాలో మట్టికుండతో అనుసంధానించే విన్యాసం
ఒకటుండేది ఒకటుండేది ఒకటుండేది’
(‘చాలా ఒకట్లుండేవి’ ఖండిక నుంచి)

ఎన్నెన్నో అందాల్ని పొలికించిన, ఎన్నెన్నో మధురానుబూతుల్ని అందించిన జ్ఞాపకాలు ప్రపంచీకరణ ఉచ్చులో చిక్కుకొని క్రమంగా మాయమైపోతూ పురాజ్ఞాపకాలుగా మిగిలిపోవడాన్ని గుర్తుచేసుకుంటాడు వర్తమాన కవి ఎమ్వీ రామిరెడ్డి. పెరటిబావి, మనసులో రాగాల్ని పలికించే పక్షుల ప్రభాతగానం, మట్టికుండ ద్వారా మన వొంటినిండా ఆరోగ్యాన్నందించే చెరువు చేవ్రాలు%ఔా% ఇప్పుడు ఈ పల్లె సౌందర్యాలన్నీ పురాజ్ఞాపకాల్కె పోతున్నాయి. ఆ జ్ఞాపకాల కోసం మనిషి పదేపదే పలవరించే క్షణాలు దాపురించే పరిస్థితి ఇప్పుడు వచ్చింది. ఆ పల్లెలోని పచ్చని పొలాలు కాలుష్యాన్ని వొంటినిండా నింపుకొనే ఫ్యాక్టరీలుగా మారిపోతున్నాయి. ప్రపంచీకరణ ఒక అదృశ్యశక్తిలా మనిషి నుంచి అందమైన జీవితాన్ని వేరుచేసేస్తూ వుంది. అతడి పలుకుకూ, కులుకుకూ, ఆఖరికి అతడి పూర్తి బతుకుకూ కృత్రిమత్వపు నాజూకుతనాన్ని తొడిగేస్తూవుంది. అతడిలోని అసల్కెన మనిషితనాన్ని కడిగేస్తూవుంది. ఆ దృశ్యాల్ని చూసి కవిత్వం కొండంత ఆవేదనను వెళ్లగక్కుతూ పూలకీ, ప్లాస్టిక్ పూలకీ గల తేడాను విడమరచిచెబుతోంది. అది మనిషి మనుగడను ప్రశ్నిస్తూ ఒక బృహత్తర బాధ్యతతో చైతన్యవాహిక్కై అనేక హెచ్చరికలు చేస్తూనేవుంది.

# జయహో భారత్.. మన గడ్డపై ఇటాలియన్ కంపెనీలు భారీగా పెట్టుబడులు...



వాషింగ్టన్: ఎడ్యుకేషన్ సర్వీసెస్ ఫోకస్డ్ కంపెనీ దశాబ్ద కాలంగా భారతదేశంలోని భారతీయ విద్యార్థులకు శిక్షణ ఇస్తోందని, ఇటాలియన్ కంపెనీలు ఉద్యోగాలు కల్పిస్తున్నాయని చెప్పారు. ద్వైపాక్షిక సంబంధాలకు విద్యా సంబంధాలు చాలా..జయహో భారత్.. మన గడ్డపై ఇటాలియన్ కంపెనీలు వేగంగా వృద్ధి చెందుతున్న పెట్టుబడిగా ఇటాలియన్ కంపెనీలు భారతదేశంలో 6.5 బిలియన్ల పెట్టుబడులు పెట్టాయని 'ది యూరోపియన్ హౌస్ అంబ్రోసెట్టి' ( గ్రూప్ సీనియర్ భాగస్వామి లోరెంజో తవాజ్జీ తెలిపారు. ప్రధాన ఆర్థిక వ్యవస్థకు ఇచ్చిన ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తుంది. అలాగే ఇక్కడ అభివృద్ధికి అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆయన ఉద్ఘాటించారు.శుక్రవారం ముంబైలో 'విలేజియో ఇటాలియా' ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన అనంతరం తవాజీ మాట్లాడారు. ఇటాలియన్ నేవీకి చెందిన శిక్షణా నౌక 'అమెరిగో వెస్పూచీ' ఐదు రోజుల బస సందర్భంగా ఈ ప్రదర్శనను నిర్వహిస్తున్నారు. టెక్నాలజీ విషయంలో ఇటలీ, భారత్ మధ్య బంధం మరింతగా పెరుగుతుందన్నారు. రెండు దేశాల వంటకాలు సుగంధ ద్రవ్యాల వాడకంపై దృష్టి సారిస్తాయని ఆయన అన్నారు.ఎడ్యుకేషన్ సర్వీసెస్ ఫోకస్డ్ కంపెనీ దశాబ్ద కాలంగా భారతదేశంలోని భారతీయ విద్యార్థులకు శిక్షణ ఇస్తోందని, ఇటాలియన్ కంపెనీలు ఉద్యోగాలు కల్పిస్తున్నాయని చెప్పారు. ద్వైపాక్షిక సంబంధాలకు విద్యా సంబంధాలు చాలా ముఖ్యమని ముంబయికి చెందిన మేనేజ్‌మెంట్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్ 'ఎస్‌డిఎ బొకోని ఆసియా సెంటర్'కు చెందిన అలెశాండ్రో గిలియాని అన్నారు. టెక్నికల్ స్కిల్స్‌లో భారతదేశం అగ్రగామిగా ఉందని, అయితే "సాఫ్ట్ స్కిల్స్"లో మరింత నైపుణ్యం సాధించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

చర్చలో 'ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా' చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ఎడిటర్-ఇన్-చీఫ్ విజయ్ జోషి మాట్లాడుతూ, భారతదేశం, ఇటలీ మధ్య చాలా ప్రాముఖ్యతలు ఉన్నాయని, రెండు దేశాల ప్రజలు ఒకరి గురించి ఒకరు తెలుసుకోవాలని అన్నారు. తాను ఇటలీకి పెద్ద అభిమానినని, మరే ఇతర యూరోపియన్ నగరాల కంటే రోమ్‌ను ఎక్కువ సార్లు సందర్శించానని జోషి చెప్పారు. భారత పౌరులు ఇటలీ గురించి మరింత తెలుసుకోవాలని, ఇటాలియన్ ప్రజలు భారతదేశం గురించి మరింత తెలుసుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు. భారతదేశంలో ప్రాముఖ్యత ఇస్తున్నట్లే ఇటలీలోని ప్రజలు కూడా కుటుంబ సంబంధాలకు చాలా ప్రాముఖ్యతనిస్తారని అన్నారు. ఇటలీతో తనకున్న అనుబంధం తన చిన్ననాటి నాటిదని, తన తండ్రికి ఇటాలియన్ కంపెనీ 'లాంబ్రెట్టా' స్కూటర్ ఉండేదని చెప్పారు.

# ప్రతి రూపాయి తిరిగి రాబడతాం..



అమెరికా: 'తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా-తానా'. లక్ష్యం-ఆశయం-ఉద్దేశం గొప్పవే అయినా.. ఘనమైన కీర్తి ఉన్నా.. ఇప్పుడు 'తానా' అంటే అర్థం మారుతోంది. 'తానా ఫౌండేషన్'లో రూ.30 కోట్ల రూపాయల స్కామ్ ప్రకంపనలు రేపుతోంది.అమెరికాలో మాత్రమే కాదు తెలుగు రాష్ట్రాల్లో కూడా (తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ఫౌండేషన్ స్కామ్) ఫౌండేషన్ స్కామ్ ప్రకంపనలు రేపుతోంది. ఫౌండేషన్ పేరుతో పెద్దలు 30 కోట్లు కొట్టేసిన ఘటనపై లోతుగా దర్యాప్తు జరుగుతోంది.. శ్రీకాంత్ పోలవరపు అనే కోశాధికారి, విరాళాలుగా వచ్చిన సొమ్మును తన సొంత కంపెనీకి మళ్లించుకున్నాడు. రెండేళ్ల పాటు విచ్చలవిడిగా జరిగిన ఈ స్కామ్ ఇప్పుడు వెలుగుచూడడంతో మొత్తం తానా వ్యవస్థే అవాక్కయ్యింది. ఈ స్కామ్ పై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.. ఈ తరుణంలో ఈ స్కామ్ పై %టూచీూ-% తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ఫౌండేషన్ తాజాగా స్పందించింది.. దోచుకున్న ప్రతీ రూపాయిని వసూలు చేస్తామని ప్రకటించింది.తెలుగు నేల 'పుట్టినిల్లు'.. తెలుగు జాతికి ఉత్తర అమెరికా 'మెట్టినిల్లు'.. అని అంటుంటారు ప్రవాస తెలుగువారు. ఈ అభిమానం ఎంతలా చొచ్చుకెళ్లిందంటే.. ఇదీ మనదేశమే అని ఓన్ చేసుకునేంతలా. ఎంతైనా దేశం కాని దేశమేగా అది. కష్టం వస్తే ఎవరికి చెప్పుకోవాలి? ఏదైనా ఇబ్బందొస్తే చేదోడు వాదోడుగా ఉండేదెవరు? అనుకోని పరిస్థితుల్లో చనిపోతే.. ఆఖరి చూపుకు నోచుకోనంత కష్టం వస్తే.. సాయం చేసేదెవరు? అమెరికాలో తెలుగు సంస్కృతి-సంప్రదాయాలను కాపాడేదెవరు? తెలుగు భాషను పరిరక్షించేవాళ్లెవరు? వీటన్నిటికీ సమాధానం 'తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా-తానా'. లక్ష్యం-ఆశయం-ఉద్దేశం గొప్పవే అయినా.. ఘనమైన కీర్తి ఉన్నా.. ఇప్పుడు 'తానా' అంటే అర్థం మారుతోంది. 'తానా ఫౌండేషన్'లో రూ.30 కోట్ల రూపాయల స్కామ్ ప్రకంపనలు రేపుతోంది.అమెరికాలో మాత్రమే కాదు తెలుగు రాష్ట్రాల్లో కూడా %టూచీూ% ఫౌండేషన్ స్కామ్ ప్రకంపనలు రేపుతోంది. ఫౌండేషన్ పేరుతో పెద్దలు 30 కోట్లు కొట్టేసిన వైనంపై లోతుగా దర్యాప్తు జరిగే అవకాశాలు కన్పిస్తున్నాయి. శ్రీకాంత్ పోలవరపు అనే కోశాధికారి, విరాళాలుగా వచ్చిన సొమ్మును తన సొంత కంపెనీకి మళ్లించుకున్నాడు. రెండేళ్ల పాటు విచ్చలవిడిగా జరిగిన ఈ స్కామ్ ఇప్పుడు వెలుగుచూడడంతో మొత్తం తానా వ్యవస్థే అవాక్కయ్యింది. సోమవారం సర్వసభ్య సమావేశం పెడితే.. తిరిగి ఇచ్చేస్తా, వదిలేయండి అంటూ శ్రీకాంత్ పోలవరపు ఒకమాట చెప్పి ఆఫ్‌లైన్ అయిపోయాడు. అంతేకాదు.. ఉన్నపళంగా లక్షడాలర్లు తానా అకౌంట్‌కి రివర్స్ పంపేశాడు. మిగతాదీ డిసెంబర్ చివరి నాటికి ఇచ్చేస్తానని ప్రాధేయపడ్డాడు. కానీ కుదరదు.. ! అతనికి నోటీసులు, ఫైనాన్షియల్ ఫ్రాడ్‌కి సంబంధించిన సెక్షన్లు అప్లై చెయ్యాలని తానా సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

# ఆదివారమే సెలవు దినంగా ఎందుకు ప్రకటించారు? దీని వెనుక చరిత్ర ఏమిటి?






భారతదేశంలో బ్రిటిష్ పాలనలో కార్మికులను ప్రతిరోజూ పని చేసేవారు. వారానికి సెలవులు అంటూ ఏమి ఉండేవి కావు. ఒక రోజు సెలవు కోసం ఉద్యమం కూడా జరిగింది. ఆదివారం సెలవుదినం క్రెడిట్ రోమన్ అంపైర్‌కు ఇవ్వబడుతుంది. అది యూరప్‌లో వ్యాపించింది.. మనిషి జీవించడానికి వారంలో ఆరు రోజులు కష్టపడతాడు. ఇక వారంలో విశ్రాంతి తీసుకోవడానికి ఆదివారం ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తూ ఉంటాడు. పని చేసే వ్యక్తి ఆదివారం కోసం వారం మొత్తం వేచి ఉంటాడు. ఎందుకంటే చాలా మందికి సాధారణంగా ఈ రోజున సెలవు ఉంటుంది. కానీ వారపు సెలవు ఆదివారం మాత్రమే ఎందుకు అని మీరు ఎప్పుడైనా ఆలోచించారా? దీని వెనుక కథ ఏమిటి?

అయితే పూర్వ కాలంలో పని చేసేవారికి సెలవు అంటూ ఉండేది కాదు. దీనికి ప్రధాన కారణం పూర్వం మనదేశంలో వ్యవసాయం చేసేవారు ఎక్కువగా ఉండేవారు. కానీ బ్రిటిష్ వారు మన దేశాన్ని ఆక్రమించిన తరువాత మన దేశంలో వారు చేసే కార్యకలాపాలకు మన భారతీయులను కూలీలుగా తీసుకోవడం మొదలుపెట్టారు. రోజుకు ఎంతో కొంత ధనం రావడం వల్ల చాలా మంది ప్రజలు ప్రతిరోజు బ్రిటిష్ వారి వద్దకు వెళ్లి పని చేసే వాళ్ళు క్రమంలో సంఘంలో జరిగే సమస్యలు పరిష్కరించడానికి ఎవరు సరిగ్గా సమయాన్ని కేటాయించేవారు కాదు.భారతదేశంలో బ్రిటిష్ పాలనలో కార్మికులను ప్రతిరోజూ పని చేసేవారు. వారానికి సెలవులు అంటూ ఏమి ఉండేవి కావు. ఒక రోజు సెలవు కోసం ఉద్యమం కూడా జరిగింది. ఆదివారం సెలవుదినం క్రెడిట్ రోమన్ అంపైర్‌కు ఇవ్వబడుతుంది. అది యూరప్‌లో వ్యాపించింది. క్రమంగా ఆదివారం మొత్తం ప్రపంచానికి సెలవుదినంగా ప్రకటించారు.అన్ని ప్రాచీన నాగరికతలలో సూర్య భగవానుడు ఆదివారం నాడు పూజలందుకున్నాడట. ప్రజలు ఒక నిర్ణీత రోజున దేవుణ్ణి పూజించేవారు అందుకే ఈ రోజును 'ఆదివారం' అంటే సూర్యుని రోజుగా ప్రకటించారు. చర్చిల్లో కూడా ప్రజలు ఈ రోజున ప్రార్థనల కోసం అక్కడికి వెళ్లడం ప్రారంభించారు. అందువల్ల ప్రజల మనోభావాలను గౌరవిస్తూ 'ఆదివారం'ను సెలవు దినంగా ప్రకటించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.

క్రీ.శ.321లో, కాన్స్టాంటైన్ చక్రవర్తి ఆదివారాన్ని సెలవు దినంగా ప్రకటించాడు. ఏడు రోజుల అధికారిక రోమన్ వారంలో ఆదివారం సెలవు దినంగా ఉండాలని ఆయన ఆదేశించారు. దీని కోసం అతను మొదటి పౌర చట్టాన్ని ప్రవేశపెట్టాడు. అయితే రైతులు పని చేసుకోవచ్చని కూడా చెప్పారు. దీని తరువాత ఈ భావన ఐరోపాలో వ్యాపించింది. యూరప్, అమెరికా జనాభాలో ఎక్కువ మంది క్రైస్తవులుగా మారినప్పుడు, వారు ఈ రోజున చర్చికి వెళ్లి అక్కడ ప్రార్థనలు చేయడం ప్రారంభించారు.భారతదేశంలో ఆదివారం సెలవు దినంగా ప్రకటించిన ఘనత మహారాష్ట్ర కార్మిక నాయకుడు నారాయణ్ మేఘాజీ లోఖండే. బ్రిటిష్ వారు వచ్చిన తర్వాత భారతదేశంలోని కార్మికులు వారంలో ఏడు రోజులు పని చేయాల్సి వచ్చింది. అతనికి సెలవు లేదు. అయితే బ్రిటిష్ పాలకుడు, అతని సిబ్బంది ఆదివారం సెలవు దినంగా జరుపుకునేవారు. కానీ భారతదేశంలో ట్రేడ్ యూనియన్ల వంటి సంస్థలు ఉనికిలోకి రావడం ప్రారంభించినప్పుడు, వారు కార్మికులకు ఒక రోజు సెలవు ఇవ్వాలని బ్రిటిష్ వారి ముందు తమ గొంతును పెంచారు. దీని తరువాత ఈ సమస్యపై 7 సంవత్సరాలు ఉద్యమం నడిచింది. చివరగా, జూన్ 10, 1890 న, బ్రిటిష్ ప్రభుత్వం ఆదివారం కూలీలకు, ఇతరులకు సెలవు దినంగా ప్రకటించింది. ఏదీ ఏమైనా కొన్ని సంవత్సరాల ఉద్యమం తర్వాత ఆదివారం సెలవు దినంగా ప్రకటించారు.

## బాబోయ్.. గోల్డ్ టీ గురించి ఎప్పుడైనా విన్నారా..? దీని ధర ఎంతో తెలిస్తే కళ్లు బైర్లు కమ్మాల్సిందే..




అమెరికా:ఈ వీడియోకి ఇప్పటివరకు 90000 కంటే ఎక్కువ వ్యూస్ వచ్చాయి. ఈ వీడియోపై చాలా మంది ఫన్నీ కామెంట్స్ చేశారు. బ్రదర్ ఈ టీ తాగడానికి ఈఎంఐ సదుపాయం అందుబాటులో ఉందా అంటూ ఒకరు అడిగితే, బాబోయ్ ఇంత ఖరీదైన ఛాయ్ నేను కలలో కూడా ఊహించలేదని మరొక వినియోగదారు వ్యాఖ్యానించారు.ఉదయం లేవగానే చాలా మందికి కామన్ గా ఉండే అలవాటు టీ తాగడం లేదంటే%ా% కాఫీ తాగడం లాంటివి చేస్తారు. ఈ రెండు పనులు చేయకుండా చాలా మందికి వారి రోజు మొదలుకాదు అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. అందుకే భారతదేశానికి టీ తో ఒక ప్రత్యేకమైన సంబంధం ఉందని చెప్పాలి. ఎందుకంటే ఇది కేవలం టీ మాత్రమే కాదు, సామాజిక పరస్పర చర్య, సంబంధాలను బలోపేతం చేసే సాధనం. మన ఇంటికి ఎవరైనా వచ్చినా లేదా మనం ఎవరి ఇంటికి వెళ్లినా ముందుగా మనల్ని ఆహ్వానించేది టీ. మనదేశంలో రూ.5, 10 రూపాయలు మొదలుకొని వందలు వేల ధరల్లో కూడా ఈ టీ లభిస్తుంది. అత్యంత ఖరీదైన టీ తాజ్ ప్యాలెస్ హోటల్‌లో అందుబాటులో ఉంటుంది. ఇక్కడ టీ ధర రూ.700 నుండి రూ.750 వరకు ఉంటుందని తెలిస్తే నోరెళ్ల బెట్టాల్సిందే.. అయితే దుబాయ్‌లో ఒక టీ ఖరీదు తెలిస్తే మీ కళ్లు బైర్లు కమ్మాల్సిందే..! దాని ధర అక్షరాల లక్ష రూపాయలట.. అలాంటి ఛాయ్ స్పెషల్ ఏంటో ఇక్కడ తెలుసుకుందాం..దుబాయ్‌లోని ఓ కేఫ్‌లో 24 క్యారెట్ల గోల్డ్ టీ లభిస్తుంది. %ఐ×ఖీజ%లోని ఎమిరేట్స్ ఫైనాన్షియల్ టవర్స్‌లో ఉన్న బోహో కేఫ్‌లో ఇంత ఖరీదైన టీ విక్రయిస్తున్నారు. దీనిని భారతీయ సంతతికి చెందిన సుచేతా శర్మ అనే మహిళ నడుపుతున్నారు. ఈ కేఫ్‌లో 24 క్యారెట్ల గోల్డ్ లీఫ్‌తో అందించే 'గోల్డ్ కడక్' టీతో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

ఇంటర్‌నెట్‌లో ఇటీవల ఒక వైరల్ వీడియో కనిపించింది. దీనిలో ఫుడ్ వ్లాగర్ కేఫ్-రెస్టారెంట్, దాని అత్యంత ఖరీదైన టీ గురించి చెబుతోంది. బంగారు పౌడర్, బంగారు రేకులతో కవర్ చేసి ఉంచిన స్వచ్ఛమైన వెండి కప్పుసాసర్‌లో ఈ టీ ని సర్వ్ చేస్తారని వ్లాగర్ వివరించాడు.

ఇకపోతే, ఈ వీడియోపై నెటిజన్లు పెద్ద సంఖ్యలో స్పందించారు. ఈ వీడియోకి ఇప్పటివరకు 90000 కంటే ఎక్కువ వ్యూస్ వచ్చాయి. ఈ వీడియోపై చాలా మంది ఫన్నీ కామెంట్స్ చేశారు. బ్రదర్ ఈ టీ తాగడానికి ఈఎంఐ సదుపాయం అందుబాటులో ఉందా అంటూ ఒకరు అడిగితే, బాబోయ్ ఇంత ఖరీదైన ఛాయ్ నేను కలలో కూడా ఊహించలేదని మరొక వినియోగదారు వ్యాఖ్యానించారు.

## ఎర్ర సముద్రంలో మునిగిపోయిన టూరిస్ట్ బోటు..16 మంది గల్లంతు.. అందరూ విదేశీయులే..



అమెరికా: బోటు సముద్రంలో ప్రయాణిస్తుండగా ఒక్కసారిగా వచ్చిన భారీ అల బోటును గట్టిగా ఢీకొట్టిందని అందువల్లే బోటు మునిగిపోయిందని అధికారులు వివరించారు. అల తాకిన సమయంలో కొంతమంది ప్రయాణికులు తమ క్యాబిన్లలో ఉండటం వల్ల బయటకు వచ్చే అవకాశం లేకుండా చిక్కుకుపోయారని సమాచారం.ఎర్ర సముద్రంలో టూరిస్టు బోటు ప్రమాదవశాత్తు మునిగిపోయిన సంఘటన కలకలం రేపింది. బోటు ప్రమాదంలో విదేశీయులు సహా 18 మంది గల్లంతయ్యారు. బోటులో మొత్తం 44 మంది ప్రయాణికులు ఉన్నట్టు సమాచారం. వీరిలో 31 మంది పర్యాటకులు కాగా, 13 మంది సిబ్బంది అని అధికారులు తెలిపారు. మునిగిపోయిన పర్యాటక బోటు ప్రమాదంలో గల్లైంత వారిలో నుంచి 28 మందిని రక్షించారు. రంతా స్వల్ప గాయాలతో బయటపడ్డారని వెల్లడించారు. గల్లంతైన పడవలో అమెరికా, జర్మనీ, బ్రిటన్, పోలాండ్, బెల్జియం, ఫిన్లాండ్, చైనా, స్లోవేకియా, స్పెయిన్, ఐర్లాండ్ దేశాలకు చెందిన 31 మంది విదేశీయులు ఉన్నాట్టుగా అధికారులు వెల్లడించారు.ఈజిప్ట్ తీరానికి సమీపంలో జరిగిన ఈ ఘటనలో 16 మంది గల్లంతయ్యారు. 13 మంది సిబ్బందితో సహా 44 మందితో ఉన్న లగ్జరీ యాచ్ ఎర్ర సముద్రంలో మునిగిపోయింది. నవంబర్ 25 సోమవారం సాయంత్రం ప్రమాదం జరిగింది. 'సీ స్టోరీ' బోట్‌లో ఎలాంటి సాంకేతిక సమస్యలు లేవని, వారి ప్రయాణానికి ముందు అవసరమైన అన్ని అనుమతులు లభించాయని అధికారులు తెలిపారు. నావిగేషనల్ భద్రతకు సంబంధించి కూడా పూర్తి చర్యలు తీసుకున్నట్టుగా చెప్పారు. అయితే, బోటు సముద్రంలో ప్రయాణిస్తుండగా ఒక్కసారిగా వచ్చిన భారీ అల బోటును గట్టిగా ఢీకొట్టిందని అందువల్లే బోటు మునిగిపోయిందని అధికారులు వివరించారు. అల తాకిన సమయంలో కొంతమంది ప్రయాణికులు తమ క్యాబిన్లలో ఉండటం వల్ల బయటకు వచ్చే అవకాశం లేకుండా చిక్కుకుపోయారని సమాచారం. గల్లంతైన వారి కోసం రెస్క్యూ బృందాలు విస్తృతంగా గాలింపు చర్యలు చేపడుతున్నాయని తెలిపారు.

## అంతరిక్ష పరిశోధనా సంస్థలో అగ్ని ప్రమాదం.. లాంచ్‌ప్యాడ్ పైనే పేలిపోయిన రాకెట్..!

జపాన్: కొండ చాటున భారీ పేలుడు చోటుచేసుకొని మంటలు ఎగసిపడుతున్నట్లు వీడియోలో కనిపిస్తుంది. అయితే, ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు ఇంటర్నెట్‌లో వైరల్ అయ్యాయి. ఘోరమైన పేలుడు, దానికి తోడు మంటలు ఎగిసిపడుతున్న దృశ్యాలు అందరిలో కలకలం రేపాయి.ప్రపంచంలో అతి భారీ అంతరిక్ష ప్రయోగాలు చేసే దేశాల్లో ఒకటైన జపాన్‌కు మరోసారి అపజయమే ఎదురైంది. జపాన్ స్పేస్ ఏజెన్సీ చేపట్టిన రాకెట్ ఇంజిన్ పరీక్ష ఘోరంగా విఫలమైంది. ఎప్సిలాన్ ఎస్ రాకెట్ ఇంజిన్ పేలిపోయి పూర్తిగా దహనమైంది. ఈ ఘటన మంగళవారం ఉదయం నైరుతి జపాన్‌లోని తనెగాషిమా స్పేస్ సెంటర్‌లో జరిగింది. మంగళవారం ఉదయం ఎప్సిలాన్ ఎస్ రాకెట్ ఇంజిన్ పేలి దహనమైపోయింది. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.నైరుతి జపాన్‌లోని తనెగాషిమా స్పేస్ సెంటర్‌లో చోటుచేసుకొన్న ఈ ప్రమాదంలో ప్రాణనష్టానికి సంబంధించి ఎటువంటి సమాచారం లేదు. కొండ చాటున భారీ పేలుడు చోటుచేసుకొని మంటలు ఎగసిపడుతున్నట్లు వీడియోలో కనిపిస్తుంది. అయితే, ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు ఇంటర్నెట్‌లో వైరల్ అయ్యాయి. ఘోరమైన పేలుడు, దానికి తోడు మంటలు ఎగిసిపడుతున్న దృశ్యాలు అందరిలో కలకలం రేపాయి.గత రెండేళ్ల కాలంలో రెండు సార్లు ఇలాంటి ఫెయిల్యూర్‌నే చవి చూసింది జపాన్. 2022 అక్టోబర్‌లో ఘన ఇంధనం ఆధారంగా పనిచేసే ఎప్సిలాన్ రాకెట్‌ను జపాన్ ప్రయోగించింది. అప్పట్లో ఆ ప్రయోగం విఫలమైంది. 2023 జులైలోనూ జపాన్ ఏరోస్పేస్ సంస్థ అభివృద్ధి చేసిన ఎప్సిలాన్ రాకెట్ ఇంజిన్ పరీక్షల సమయంలోనే పేలిపోయింది.

# వికారాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే నా యొక్క లక్ష్యం











## అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్

**సత్యమేవ జయతే- మోమిన్ పేట్** వికారాబాద్ జిల్లా మూమెంట్ పేట్ మండలం లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వికారాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన యొక్క లక్ష్యంగా పెట్టుకున్నారని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ శనివారం తెలిపారు. గత ఎన్నికల్లో రెండుసార్లు నేను ఓడిపోయినప్పటికిని ప్రజలు నాపై నమ్మకం ఉంచి మల్లి గెలిపించాలని అందుకే నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని మమ్ము చేయకుండా భవిష్యత్తు తరాలు ప్రతి ఒక్కరు గుర్తించుకునేలా నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడిపించేందుకు కంకణం కట్టుకున్నానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. శనివారం మూమెంట్ పేటలోని ఎల్వాల్ సంస్థ అనాధ విద్యార్థుల కోసం సంస్థ ఆవరణలో ఏర్పాటు చేసిన క్రికెట్ బాక్స్ మోమిన్ పేట్ నూతన పిఎసిఎస్ భవనం గోదావరి ఆయన ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద నిద్రతో మండలంలోని మల్లారెడ్డిగూడెం చక్రం పల్లి పంచాయతీ భవనాల పనులకు శంకుస్థాపన చేశారు. నేను గెలిచిన యాడాదిలోనే 950 కోట్ల నిధులను నియోజకవర్గము అభివృద్ధి కోసం తీసుకువచ్చానని అన్నారు మోమిన్ పెట్ మండలం అభివృద్ధి కోసం ఇప్పటికే 44.46 కోట్ల రూపాయల నిధులు వెచ్చించినట్లు ఆయన తెలిపారు జిల్లాలోని మోమిన్ పెట్ పి ఎస్ ఎస్ ను ఉత్తమంగా తీర్చిదిద్దిన అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డిని పాలకవర్గ సభ్యులను ఆయన అభినందించారు ఈ కార్యక్రమంలో డిసిసిబి అధ్యక్షుడు సత్తయ్య ఏఎంసి చైర్మన్ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# మండల పరిషత్ లో సామాజిక తనిఖీ ప్రజా దర్బార్



## - డి ఆర్ డి ఓ బాలరాజ్



**సత్యమేవ జయతే -కొండాపూర్**మండలంలో అన్ని గ్రామాలలో 3.84 కోట్ల పనులు 2023. 20204 సంవత్సరంలో జరిగిన ఉపాధి హామీ పనులు గ్రామాల్లో ఆడిట్ తనిఖీ బృందాలు తనికి నిర్వహించడం జరిగిందని డిఆర్డిఓ బాలరాజు అన్నారు. శనివారం మండల కేంద్రమైన కొండాపూర్ లో 14వ సామాజిక తనిఖీ ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ బాలరాజు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులపై గత వారం రోజులపాటు గ్రామాలలో సర్వేలు నిర్వహించి జరిగిన పనులపై రికార్డులు తనిఖీ చేశారు. గ్రామాల్లో జరిగిన పనులపై ఫీల్డ్ అసిస్టెంట్లు వివరాలు వెల్లడించారు. తమ్మలి బాయ్ తాండ. కొండాపూర్ లో మొక్కలు పెంపకంలో పెంపకానికి అధిక నిధు లు దుర్వినియోగం జరిగినట్లు తనిఖీ లో గుర్తించి తనిఖీ బృందం చెప్పింది. ఈ కార్యక్రమంలో డి వివో నాగేశ్వరరావు. ఎస్ క్యూ సి శ్రీలత, అసిస్టెంట్ పిడి పూజ, ప్లాంటేషన్ మేనేజర్ మణికుమార్. ఎంపీడీవో శ్రీనివాస్. ఏపీవో వీరప్ప. ఎంపీ ఓ శ్రీనివాస్ ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.